ISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 26

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

విశాలాంధ్ర

నంపుటి 19 సంచిక 53] విజయవాడ 13—5—1969 మంగళవారం [6 పేజీలు 12 పై.

హైకోర్టు తీర్పు దృష్ట్యా బ్రహ్మానందరెడ్డి తక్షణం రాజీనామా ఇవ్వాలి

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం డిమాండ్ ;

హైదరాబాద్, మే 12

ఇంజనీర్ల ప్రమోషన్ విషయంలో ముఖ్య మంత్రి పబ్లిక్ వర్క్సు మంత్రి అక్రమపద్ధతులు అనుసరించారని ఇటీవల హైకోర్టు వారిరువురిని మందలించిన దృష్ట్యా ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ జె వి. నరసింగరావు తక్షణం రాజీనామా ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం డిమాండ్ చేసింది.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం ఈ నెల 9, 10 తేదీలలో హైదరాబాద్‌లో సమావేశమైంది.

మే 18 19 తేదీలలో విజయవాడలో జరుగనున్న పార్టీ కార్యవర్గ సమావేశం ఎజెండాను రూపొందించింది.

ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొని వున్న రాజకీయ పరిస్థితిని ఇంజనీర్ల కేసు విషయంలో హైకోర్టు తీర్పును కార్యదర్శి వర్గం సమీక్షించింది

ఇంజనీర్ల కేసు విషయంలో హైకోర్టు తీర్పు, ఆ సందర్భంగా పబ్లిక్ వర్క్సు మంత్రి, ముఖ్యమంత్రి పై న్యాయ స్థానం చేసిన విమర్శలు ప్రభుత్వ తప్పుడు విధానాలను, అదిచేసిన అన్యాయాలను మరింత విస్పష్టం చేశాయని కార్యదర్శివర్గం నేడు పత్రికలకు విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నది

ప్రభుత్వమూ, ప్రత్యేకించి ముఖ్యమంత్రి, పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి తక్షణం రాజీనామా చేయవలసిన అవసరాన్ని ఇది వక్కాణిస్తున్నది

ఉద్యోగ సమానత, వేతనాల సమానత, సీనియారిటీ, ప్రమోషన్ తదితర విషయాలలోని అన్యాయాలను దర్యాప్తు జరిపి, ఒక అవార్డు నివ్వడానికి ఒక ఉన్నతాధికార కమిషన్ ఏర్పాటుచేయడం తప్పనిసరి అ కమిషన్ అవార్డుకు ప్రభుత్వంకట్టుబడి వుండాలి న్యాయస్థాన తీర్పులకు లోబడి ప్రభుత్వం లక్ష్య పెట్టకపోవడం ఆశ్చర్యకరం అని ఆ ప్రకటనలో పేర్కొనబడింది

ఆంధ్రప్రదేశ్ సమైక్యత ద్వారానే అభివృద్ధి

హైదరాబాద్ మాజీ మేయరు ప్రకటన

హైదరాబాద్, మే 12

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీమేయరు శ్రీ యస్. యాదగిరి, డిప్యూటీ మేయరు శ్రీ సయ్యద్ అహ్మద్ అలీ నేడు సమైక్య ఆంధ్రప్రదేశ్ అవసరాన్ని నొక్కి వక్కాణించారు.

ఇప్పటి లాగానే ఆంధ్రప్రదేశ్ సమైక్యంగా వుంటే రాష్ట్ర ప్రతిష్ఠ ద్విగుణీకృతమవుతుందని వారొక సంయుక్త ప్రకటనలో చెప్పారు

రాష్ట్రంలోని పేర్పాటు ధోరణులు దేశ సమైక్యతకు, సమగ్రతకు ప్రమాదకరమని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు

ప్రత్యేకతెంగాణా ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగకల్పన ఆర్థిక వనరుల్లో కల్గుతుందని చెప్పడం ఎండమావులను రుజువు చేస్తాయని వారు స్పష్టం చేశారు.

ఈ పేర్పాటు ధోరణులను విరోధించక పోతే క్రమబద్ధమైన అభివృద్ధి కుంటుపడు తుందని వారు తెలిపారు.

భావోద్వేకాలు ఆరికట్టబడతాయని, విద్వేషాలకు తెర్పడతాయని వారు ఆశించారు.

వారాని అష్టమూల ప్రణాళిక అమలు చేయడంతప్ప ఆంధ్రులకు మరోమార్గం లేదని వారు చెప్పారు.

డా. చెన్నారెడ్డి వైఖరి ప్రమాదకరం

శ్రీయుతులు మక్దుం మొహియుద్దీన్ రాజ్ బహదూర్ గౌడ్‌ల విమర్శ

హైదరాబాద్, మే 12

ఆంధ్రప్రదేశ్ ఐక్యత రక్షణకు కమ్యూనిస్టుపార్టీ తీసుకొన్న వైఖరికి యే ఉద్దేశాలను ఆంటగట్టడం డా. చెన్నారెడ్డికి సాధ్యం కాదని కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు మక్దుం మొహియుద్దీన్, శ్రీ రాజ్‌బహదూర్ గౌడ్ నేడిక్కడ విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

రాజకీయ వైఖరులను తీసుకొనడంలో తన వ్యక్తిగత వాంఛలకు తగినట్లుగా పార్టీని వదలి మరొకపార్టీలో చేరడంలో డా. చెన్నారెడ్డి తగినంతగా అప్రతిష్ఠపాలయ్యారు అని వారు తెలిపారు.

కాంగ్రెసు రవివ్యత్తుపట్ల, కాంగ్రెసును బ్రద్దలుచేయడానికి కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నిస్తున్నదని డా. రెడ్డి మొరటు కన్నీళ్ళు కార్చాల్సిన అవసరం లేదు. ఎడాపెడా విధానాలను అమితంగా అమలు జరుపుకున్న కాంగ్రెసు పార్టీ యిప్పటికే విచ్ఛిన్నదశలో నున్నది. ఈ కార్యక్రమాలను కాకాస్తు చెన్నారెడ్లు బాగా నిర్వర్తిస్తున్నారు అని ఆ ప్రకటనలో అన్నారు.

శ్రీ రెడ్డితోసహా కాంగ్రెసు పార్టీ సంవత్సరాల తరబడిగా చేసిన చెడ్డ పనులను చేయని మంచి పనులను దాదాపుకిమ్రాలమే శ్రీ చెన్నారెడ్డి ప్రయత్నిస్తున్నారు వారసవంగా పేరుకొనిపోయిన అన్యాయాలు నేటి పరిస్థితికి దారితీశాయి. ఆ ఎరిస్థితి పేర్పాటు ధోరణుల్ప పుట్టించాయి. కాంగ్రెసు ప్రభుత్వం చేసిన నేరాలను విస్మరించడానికి వీలులేదు తనకు వచ్చిన నిరాశ నిస్పృహల ఫలితంగానే డా. చెన్నారెడ్డి పేర్పాటు మార్గాన్ని చేబట్టారు ఆ మార్గం తెలంగాణా ప్రజలకు పెద్ద విపత్తును కలిగిస్తుందని ఆ ప్రకటనలో వివరించారు.

ప్రాంతీయ కమిటీ ఉపసంఘం సమావేశం వాయిదా

తెలంగాణా సమస్యపై భేదాభిప్రాయాలు

హైదరాబాద్, మే 12

నేడిక్కడ 28 మందితో కూడిన తెలంగాణా ప్రాంతీయ కమిటీ ఉపసంఘం సమావేశమై తెలంగాణా సమస్యపై ఒక ఆమోదయోగ్యమైన పరిష్కారమార్గాన్ని కనుగొనకుండానే వాయిదా పడింది.

ఉపసంఘం తిరిగి రాత్రికి సమావేశం కానున్నది

ప్రభుత్వం వైపునుంచి నిర్దిష్టమైన ప్రతిపాదన యేదీ లేకుండా ఉపసంఘం ప్రస్తుతం చేయగలిగిందేమీలేదని కొందరు సభ్యులు చెప్పినట్లు తెలుస్తున్నది ఈ విషయంలో కమిటీయే ఒక సూచనచేయాలని మరికొందరు సభ్యులు భావించారు.

ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రతిపాదనను చేసిన అనంతరం మాత్రమే ఉపసంఘం తనఅభిప్రాయాన్నివ్యక్తంజేయగలుగుతుందని ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు శ్రీ పొక్కారావు సమావేశంలో అన్నారు లేనిపక్షంలో ఏ ప్రాంతానికి తీవ్రమైన నష్టం వర్చలు ఉంటాయని సమస్య ఎరిష్కారం కాదని చెప్పారు.

ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని వివరిస్తూ ఉపసంఘానికి ఒక నోట్‌ను నేటి రాత్రికి సమర్పిస్తానని విద్యామంత్రి శ్రీ పి. వి నరసింహారావు చివరికి వాగ్దానం చేశారు.

కాంగ్రెసుపార్టీ ఎంతో ప్రియమో, ప్రత్యేక తెలంగాణా అంతే

శ్రీ చెన్నారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మే 12

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పాటు జేయడానికి తక్షణం చర్యలు తీసుకోకపోతే ఆ ప్రాంతంలో కాంతిభ్రమణం పరిస్థితి మరింత దిగజారుతుందని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ పుల్లా చెన్నారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మహబూబ్‌నగర్‌లో నిన్నజరిగినకాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో డాక్టర్ చెన్నారెడ్డి ప్రసంగిస్తూ తనకు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఎంత ప్రియమైనదో, కాంగ్రెసుపార్టి కూడా అంతే ప్రియమైన దన్నారు

ప్రత్యేక తెలంగాణావాదం వ్యాప్తిచేయడానికి తగినంత స్వాతంత్ర్యం ఇవ్వకపోతే, తమ ప్రాంతానికి ఒక ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేస్తామని శ్రీ చెన్నారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని బెదరించారు.

శ్రీ నూకల నరోత్తమరెడ్డి మాట్లాడుతూ తాను ప్రత్యేక తెలంగాణా డిమాండును బలపర్చడానికి కారణం, తనకు ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ పదవి ఇవ్వకపోవడం వల్ల కాదని పేర్కొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న వారిలో మాజీ రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ, శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీ అచ్యుతరెడ్డి ప్రభృతులున్నారు.

డాక్టరు హుస్సేన్ తరువాత ఎవరు ?



—By agreement With Sankar's Weekly

చెన్నారెడ్డి వర్గంచే తెలంగాణాలో ప్రజాభిప్రాయ సేకరణ

హైదరాబాద్, మే 1

ప్రత్యేక తెలంగాణారాష్ట్రం ఏర్పాటు సమస్య పై ప్రజల అభిప్రాయ సేకరణకు తెలంగాణా ప్రాంతంలో అనధికార "ప్రజాభిప్రాయసేకరణ' జరుగుతున్నారు.

ఇటీవల వాయిదాపడిన పంచాయతీ ఎన్నికల నిమిత్తం ప్రభుత్వం తయారుచేసిన ఓటర్ల జాబితాలోని ఓటర్లు ఈ పోలింగ్‌లో వాళ్లాంపారు. పంచాయతీ ప్రెసిడెంట్లు దీనిని నిర్వహిస్తారు

ప్రత్యేక తెలంగాణా కొరకు ప్రచారం చేస్తున్న కాంగ్రెసులోని ఒక వర్గం నిన్న మహబూబ్‌నగర్‌లో జరిగిన తొలి సమావేశంలో పై నిర్ణయం ప్రకటించబడింది. ఈ తెలంగాణా జిల్లాలోను ఈ విధంగా సమావేశాలు జరుగుతాయి

రెండు వారాలలో కనీసం 50 లక్షల సంతకాలు సేకరించాలని కాంగ్రెసు నాయకులు భావిస్తున్నారని. తద్వారా ప్రజలు ప్రత్యేక తెలంగాణా ఉద్యమం వెనుకనున్నారని నిరూపిత మౌతుందని మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ చెప్పారు.

ఈ సమావేశానికి మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ పుల్లా చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. కాంగ్రెసు వాదులు ప్రత్యేక తెలంగాణా ప్రయోజనాలు ముఖ్యమా లేక కాంగ్రెస్ సంస్థ ప్రయోజనాలు ముఖ్యమైనవి ఎంచుకోవలసివస్తే వారు ప్రత్యేక తెలంగాణను ఎంచుకుంటారని ఆయన చెప్పారు.

తెలంగాణాలోని కాంగ్రెస్ వారిపై ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఎట్టుబడితే వారు తమ మంత్రి తెలంగాణా ప్రదేశ్ కమిటీకి రాజీనామా చేస్తారని చెప్పారు.

తెలంగాణా ప్రాంతీయకమిటీ మాజీ అధ్యక్షులు శ్రీయుతులు టి హయగ్రీవాచారి, కె ఇచ్యుతరెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ ఎన్. నరోత్తమ రెడ్డి మాజీ సమాచారమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్. రికొందరు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని సమర్థిస్తూ మాట్లాడారు.

ఈ సదస్సును మహబూబ్ నగర్ జిల్లాలోని 16 మంది పంచాయతీ సమితుల ప్రసిడెంటులలో 14 మంది 60 మంది గ్రామ పంచాయతీ ప్రసిడెంటులలో 620 మంది హాజరైనారని కాంగ్రెస్‌నా యకులు చెప్పారు

సదస్సుకు అధ్యక్షత వహించిన మాజీ ఎం. ఎల్. ఎ శ్రీ యం రామిరెడ్డి మాట్లాడుతూ జూన్ 6 వ తేదీనాటికి జిల్లాలో పరిపాలనను స్తంభింప జేస్తామన్నారు.

శ్రీ కుంజూపై న్యాయ విచారణ

కేరళ ఐక్య సంఘటన సమావేశంలో చర్చలు

తిరువనంతపురం, మే 12

కేరళ ఆర్థికమంత్రి శ్రీ పి. కె కుంజూపై (ఇండియన్ సోషలిస్టుపార్టీ) వచ్చిన అవినీతి ఆరోపణలపై న్యాయవిచారణ జరపాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం వలన ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించడానికి కేరళ ఐక్యసంఘటన సమన్వయ కమిటీ నేటి ఉదయం రెండవసారి సమావేశమైంది.

రెండు గంటలపాటు సమావేశం జరిగిన అనంతరం కమిటీ కన్వీనరు శ్రీ ఎ. రామన్ పత్రికలవారితో మాట్లాడుతూ కొత్త విషయమేమీ లేదని, చర్చలను కొనసాగిస్తున్నామని అన్నారు.

మధ్యాహ్నం తిరిగి సమావేశమయ్యే ముందుగా వివిధ పార్టీల మధ్య ద్విపక్ష సంప్రదింపులు జరుగుతాయని తెల్పారు.

రెండవరోజు సమావేశానికి ఐక్యసంఘటనలోని 8 భాగస్వామ్య పార్టీల ప్రతినిధులు, మంత్రులందరూ హాజరయ్యారు.

ఇండియన్ సోషలిస్టుపార్టీకిచెందిన ఇద్దరు మంత్రులు శ్రీయుతులు పి. ఆర్. కురూప్, పి. కె. కుంజూ కూడ హాజరయ్యారు.

కమ్యూనిస్టుపార్టీ తీర్మానం

నేటి ఉదయం సమావేశంలో రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ యస్. కుమారన్ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

శ్రీ కుంజూ పై వచ్చిన అవినీతిఆరోపణపై న్యాయవిచారణకు ముఖ్యమంత్రి చేసిన సూచనతో కమిటీ ఏకీభవిస్తున్న సమయంలోనే రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశంలో మరికొంతమంది మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై కూడ న్యాయ విచారణ జరుపడానికి ఆదేశం యివ్వవలసిందిగా ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని కమిటీ కోరుతున్నది అని ఆ తీర్మానంలో ఉన్నది.

నేటి ఉదయం సమావేశంలో ఈ తీర్మానంపట్ల రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, ఇండియన్ సోషలిస్టుపార్టీ ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారని, మిగతా పార్టీల ప్రతినిధులు మధ్యాహ్న సమావేశంలో తెలిపారని కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి తెలిపారు.

(తొలివార్తలు 6 వ పేజీలో)

శ్రీ పాటిల్‌కు 30 వేల ఓట్ల ఆధిక్యత

ఏలూరుపూర్, మే 12

ఐనస్కాంత పార్లమెంటరీ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో నేడు ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యస్. కె. పాటిల్, స్వతంత్ర పార్టీ అభ్యర్థిపై 30,500 ఓట్ల ఆధిక్యతతో నున్నారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడలో 12వ తేదీన అత్యధిక ఉష్ణోగ్రత 103.1 ఫారన్‌హీట్ డిగ్రీలు.

ప్రతిపక్షాలతో చవాన్ సంభాషణలు:

కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీలచే బహిష్కరణ

నక్సల్‌బరీవాదుల పేరుతో ప్రభుత్వానికి నిరంకుశాధికారాలివ్వటానికి తిరస్కృతి

న్యూఢిల్లీ, మే 11

నక్సల్‌బరీవాదులపై చర్యలు గైకొనడానికి మరికొన్ని నిరంకుశాధికారాలను చేజిక్కించుకొనడం గురించి చర్చించడానికి ప్రతిపక్ష పార్టీలతో హోంమంత్రి శ్రీ చావన్ ఏర్పాటు చేసిన సంభాషణలలో పాల్గొనడానికి కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు డాంగే, భూపేష్ గుప్తా లు తిరస్కరించారు.

దట్ట వ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టాన్ని సవరించడానికి హోం మంత్రిత్వ శాఖ చేసిన ప్రతిపాదనను గురించి ప్రతిపక్ష పార్టీలతో చర్చించడానికి శ్రీ చావన్ రేపు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

"పైన చెప్పబడిన చట్టం క్రింద మీరు ప్రతిపాదించిన స్వరూపంగల అధికారాలను మీ ప్రభుత్వానికి ఇవ్వడానికి మా పార్టీలు అంగీకరించవు " అని వారిరువురూ శ్రీ చావన్‌కు వ్రాసిన లేఖలో స్పష్టీకరించారు.

సమావేశానికి హాజరుకావలసిందిగా శ్రీ చావన్ పంపిన ఆహ్వానానికి జవాబుగా పంపిన లేఖను కమ్యూనిస్టుపార్టీ పత్రికలకు విడుదల చేసింది.

"దోపిడీవర్గాల అధికారానికి వ్యతిరేకంగా పీడితవర్గాల ప్రయోజనాల రక్షణకుగాను మావో సేటుంగ్ భావనలకు కట్టుబడి సాయుధ పోరాటమార్గాన్ని ప్రబోధిస్తున్న "నక్సల్‌బరీ" వాదులు భారతదేశ రాజకీయ రంగంలో ఆవిర్భవించడాన్ని ఆసరాగా తీసుకొని విరంకుశాధికారాలు కైవసం చేసుకోవడానికి ప్రభుత్వం త్వరపడుతున్నట్లుగా కనిపిస్తున్నదని శ్రీయుతులు డాంగే, భూపేష్‌గుప్తాలుఅన్నారు.

ఇతర రకాల అభ్యంతర కార్యకలాపాలు దీర్ఘ కాలంగావున్నవని వారన్నారు. హిందూ, ముస్లిం ఘర్షణలు, హరిజనులపై దాడులు, విన్న భావన వారి మధ్య, ముస్లిలు అనేక సందర్భాలలో పార్లమెంటులో ప్రస్తావింపబడినవి. అయితే వాటిని అనువుచేసుకొనడానికి ప్రత్యేక చట్టంకొరకు ప్రభుత్వం యోచించనే లేదని వారు పేర్కొన్నారు.

శివసేనవంటివాటి చర్యలపట్ల రాజకీయ పరంగా వ్యవహరిస్తామని. హోంమంత్రి చావన్ గతంలోచేసిన ప్రకటనను వారు ప్రస్తావిస్తూ, నక్సల్‌బరీ వాదులను కూడా అదేవిధంగా పరిగణించి, వారిపట్లకూడా రాజకీయపరంగా ఎందుకు వ్యవహరించరాదని ప్రశ్నించారు.

సిద్ధాంతాలపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలివ్వడానికి మేము వ్యతిరేకిస్తున్నాం. అవి ప్రాథమికం, భావప్రకటన, విర్మాణం వీటి విషయంలో రాజ్యాంగంలో యిచ్చిన ప్రాథమిక హక్కులను హరించివాటిని మేము తిరస్కరిస్తున్నాం అని కమ్యూనిస్టు నాయకులు స్పష్టీకరించారు.

(మిగతా 2 వ పేజీలో)

సోవియట్‌తో చర్చలకు చైనా సమ్మతి

హాంకాంగ్, మే 12

చైనా సోవియట్ సరిహద్దు ప్రాంతంలో వున్న ఉద్రిక్తతను సడలించడానికి, సోవియట్ యూనియన్‌తో చర్చలు జరపడానికి చైనా అంగీకరించిందని పెకింగ్ రేడియో పేర్కొంది.

చైనా సోవియట్ దేశాల సరిహద్దులపై కమిషన్ సమిష్టి సమావేశానికి చైనా అంగీకరించిందని పెకింగ్ రేడియో తెలియజేసింది

విద్యార్థి ఫెడరేషన్‌కు రు. 200 ల విరాళం

శ్రీ రాఘవాచారి దంపతులచే

హైదరాబాద్, మే 1

శ్రీ రాఘవాచారి, శ్రీమతి జ్యోత్స్న తమ వివాహ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్‌కు రు. 200 ల విరాళం యిచ్చారు.

వీరి వివాహం నిన్న సాయంత్రం గుంటూరు హిందూ కళాశాల ఆవరణలో జరిగింది.

రైలుతో బస్సుఢీ; 29 మంది మరణం

అలీఘర్ సమీపంలో దుర్ఘటన

న్యూఢిల్లీ, మే 12

అలీఘర్ సమీపంలో లెవల్ క్రాసింగ్ వద్ద నేటి ఉదయం ఒక బస్సు ఒక ప్యాసింజర్ రైలును ఢీకొనడంతో, బస్సులో మంటలు లేచి 29 మంది దుర్మరణం పాలయ్యారు.

మరో 31 మంది తీవ్రంగా గాయపడ్డారని అధికారరీత్యా నేడిక్కడ తెలిసింది.

గాయపడిన వారందరిని అలీఘర్ సివిల్ ఆసుపత్రిలో చేర్చారు.

[illegible]



పి. యల్. 480 నిధులపై ఆంక్షఅవసరం

ప్రభుత్వం నియమించిన ఆర్థిక నిపుణుల పరిశీలక బృందం సిఫారసు

న్యూఢిల్లీ, మే 11

పి. ఎల్. 480 లావాదేవీల వల్ల అమెరికా చేతుల్లో పోగు పడుతున్న రూపాయి నిధుల్ని మన దేశ మార్కెట్టులో ఖర్చు పెట్టకుండా నిషేధించేందుకు వీలుగా ఉభయ దేశాల మధ్య భవిష్యత్తులో ఒప్పందం కుదుర్చుకోవటం అవసరమని ప్రభుత్వం నియమించిన నిపుణుల బృందం సిఫారసు చేసింది.

పి. యల్. 480 లావాదేవీలు. భారత ఆర్థిక వ్యవస్థమీద ఎటువంటి ప్రభావం కలుగజేస్తాయనే విషయాన్ని పరిశీలించి, ఏమైన నష్టంకలిగించే ప్రభావం వుయితుందని భావించితే, దాని నివారణకు మార్గం సూచించవలసిందిగా కేంద్ర ప్రభుత్వం నియమించిన నిపుణులసంఘం పై సిఫారసు చేసింది. ఈ బృందానికి ప్రొఫెసర్ ఎ. యమ్. ఖుసో అధ్యక్షుడు.

పి.యల్. 480క్రింద వస్తువులనికి భారత ప్రభుత్వం తీసికుంటున్న నిధులవల్ల దేశార్థిక వ్యవస్థమీద ఏరకమయిన ప్రభావం వుందనని కార్యాలయంలో ఎనలేని రూపాయి నిధులు పోగు పడటం ప్రమాదకరమని హెచ్చరించింది. దీనివల్ల ద్రవ్యోల్బణ ప్రమాదం గలదని స్పష్టంచేసింది.

పి. యల్. 480 క్రింద చేబట్టిన పథకాలు పూర్తయి, వాటి అప్పులు పెట్టుబడులు, వడ్డీలు భారతదేశం తిరిగి చెల్లించటం మొదలయితే, రిజర్వుబ్యాంక్‌లో అమెరికా ఖాతాలో ఎనలేని నిధులు పెరుగుతాయి.

ముందుముందు ఆహార ధాన్యాల దిగుమతి నిలిచిపోతే, యిలా అమెరికా రాయబార కార్యాలయంలో పోగుపడ్డ నిధులు, మన దేశంలో ధరలపెరుగుదలకి తోడ్పడతాయి.

యుద్ధకాలంలో మాదిరి ద్రవ్య చెలామణి నర్మతి క్లిష్టమవుతుంది. ఆర్థిక వ్యవస్థ మామూలుగా పనిచేయటం దుర్భరం అవుతుంది.

అందువల్ల క్లిష్టపరిస్థితి రాకముందే, భారతదేశంలోని అమెరికా సంస్థలు, తమ వద్దగల నిధుల్ని ఖర్చుపెట్టేందుకు దళసారి పథకాల్ని నిర్జయించుకోవటం మంచిది.

లేనట్లయితే అమెరికా సంస్థలు ఈ డబ్బును వినియోగించకుండా ఆపి పెట్టేందుకు వీలుగా వాషింగ్టన్ ప్రభుత్వాన్ని మరిని రిక్లీ పొందటం మంచిది.

1956 నుంచి పి. యల్. 480 క్రింద అమెరికా రాయబార కార్యాలయం చేతిలో పోగుబడ్డ నిధులు 2,240 కోట్ల రూపాయల వరకు వున్నాయి. అందువల్ల ఈ నిధుల వినియోగం విషయంలో ఉభయ దేశాలు త్వరగా ఒక ఒప్పందానికి రావటం అత్యవసరం.

12 ఏండ్ల పయస్సులో 7వ అడుగులయిన బాలిక

రంగూన్, మే 12

రంగూన్‌లో 12 సంవత్సరాల బాలిక 7 అడుగుల 9 అంగుళాలు పొడవు వుంది. ఈ విషయం వివరీతంగా పరిగణింపబడుతుంది కారణమేమిటో తెలుసుకోవడానికి ఈ బాలిక త్వరలో విదేశాలకు వెళ్ళనున్నది.

పాగాన్‌జిల్లా తిరిగ్రామానికి చెందిన మీటిన్ సేన్ అనే ఈ బాలిక గత మార్చి 7వ తేదీనుంచి రంగూన్ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూంది. ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేనందువల్ల పొడవు అరికట్టే విధంగా చికిత్స చేయడం సాధ్యపడటం లేదని ఆసుపత్రి అధికారులు పేర్కొన్నారు.

నిన్న వయస్సులోనే ఇంత పొడవు పెరగడం ఇదే ప్రథమం. అందుకే ఇంకా పొడుగు పెరగకుండా వుండటానికి ఈ బాలిక విదేశాలకు వెళుతుంది.

బెంగాల్ శాసన మండలి రద్దుకు త్వరలో బిల్లు

న్యూఢిల్లీ, మే 12

రాష్ట్రశాసన మండలిని రద్దు చేయాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చేసినసిఫార్సును ఆమోదింపచేయడానికి త్వరలో పార్లమెంటులో బిల్లునుప్రవేశపెట్టనున్నట్లు న్యాయశాఖ మంత్రి శ్రీ పి.గోవిందమీనన్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

రాష్ట్రశాసన మండలిని రద్దు చేయాలని నంజాల్ ప్రభుత్వం నుండి తన కెలాంటి ప్రతిపాదన అందలేదన్నారు.

పార్లమెంటు సభ్యుల దినభత్యం పెంపు

న్యూఢిల్లీ, మే 12

పార్లమెంటు సభ్యుల దినభత్యాన్ని రు. 31 నుండి రు. 51 లకు పెంచటకు కేంద్ర మంత్రిమండల ఆంతరంగిక వ్యవహార కమిటీ నేడు ఆమోదించింది.

విభాగ మిశ్రా కమిటి ఏకగ్రీవంగా చేసిన అన్ని సిఫారసులను అంగీకరించాలని ఈ కమిటి నిర్ణయించింది. పార్లమెంటు సభ్యులకుబట్టించే ఈ సౌకర్యాలవల్లరు.127లక్షలు అదనంగా ఖర్చవుతుంది.

పార్లమెంటు సభ్యుల నెలజీతాలను మార్చుచేయుటకు కమిటీ అంగీకరించలేదు. ఉభయ సభల సౌకర్యాలను తగ్గించాలనే ప్రతిపాదనను కూడా ఆమోదించలేదు. ఈ నిర్ణయాలను అమలు పరచేందుకు వీలుగా చట్టాన్ని మార్చుచేయుటకు అవసరమైన బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెడతారు.

కాంగ్రెస్ సభలకు ప్రభుత్వ స్టోర్స్ దుర్వినియోగం

న్యూఢిల్లీ, మే 11

ఇటీవల హరిద్వారాలో జరిగిన కాంగ్రెసు సభలకు ప్రభుత్వస్టోర్స్‌ను అక్రమ వినియోగంపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరపవలసిందిగా హర్యానా సంయుక్త విధాయక్‌దళ్ శాసన సభాపక్షం నేడిక్కడ సమావేశంలో డిమాండ్ చేసింది.

కాంగ్రెస్ సంబంధు కాలిపోవడానికిగల కారణాంశాలపై దర్యాప్తు జరపడానికి రాష్ట్రప్రభుత్వం ఒక కమిషన్‌ను నియమించాలని సమావేశం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

రాష్ట్ర పి. డబ్ల్యు. డి. శాఖ ఎలక్ట్రికల్ నిధి బోర్డులకు చెందిన వస్తువుల వినియోగంపై దర్యాప్తు జరిపించాలని సమావేశం కోరింది

ఢిల్లీ మున్సిపల్ ఉప ఎన్నికలలో జనసంఘ్ గెలుపు

న్యూఢిల్లీ, మే 12

ఢిల్లీలో జరిగిన మున్సిపల్ ఉపఎన్నికలలో ఐ.నేషనల్ నామినేషన్‌వర్గానికి జనసంఘ్ అభ్యర్థి శ్రీ ప్రభాతీలాల్ ఎన్నికైనారు.

838 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ వి. రామ్ సోలాంకి పై విజయం సాధించారు.

తిరుపతి ఛైర్మన్‌గా శ్రీ గురవారెడ్డి ఎన్నిక

తిరుపతి, మే 12

తిరుపతి మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మన్‌గా శ్రీ పి. యస్. గురవారెడ్డి నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఎన్నికను చంద్రగిరి ఆర్. డి. వో శ్రీ ఆనందరావు నిర్వహించారు.

మలేషియాలో అలియన్స్ పార్టీకి తిరిగి అధికారం

కౌలాలంపూర్, మే 11

మలేషియా పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో అధికారంలో వున్న అలియన్స్‌పార్టీ అనేక ప్రతిష్ఠాస్థానాల్లో పరాజయం పొంది చివరకు పార్లమెంటులో కొద్దిపాటి మెజారిటీని నిలుపుకోగల్గింది.

రెండు మూడు రాష్ట్రాల్లో అలియన్స్ పార్టీ పెత్తనానికి ప్రజలు స్వస్తి చెప్పారు.

ఏలుబడు అగ్రనాయకులు, మంత్రులు అవమానం పొందారు.

నిన్న పరిశీలన ప్రకటించిన 113స్థానాల్లో అలియన్స్ పార్టీకి 67 స్థానాలు లభించాయి. యింకా తూర్పు రాష్ట్రాల్లో పోలింగ్ జరగవలసివుంది.

పెనాంగ్, పెరు, రాష్ట్రాలు మొత్తంగా ప్రతిపక్ష పార్టీల వశమయినాయి. సెలాంగొర్ రాష్ట్ర అసెంబ్లీలో అలియన్స్ పార్టీకి ప్రతిపక్షానికి చెరిసమంగా సీట్లు వచ్చాయి

కెలాంటన్ రాష్ట్రంలో ఇస్లామిక్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చింది.

తన పార్టీ తిరిగి ప్రభుత్వాన్ని స్థాపించగలదని ప్రధాని టుంకూ అబ్దుల్ రహ్మాన్ నేడుదయం ప్రకటించారు.

బలమైన ప్రతిపక్షం కావాలని దేశప్రజలు వాంఛించారు." అని ఆయన చెప్పారు.

డిప్యూటీ ప్రధాని అబ్దుల్‌రజాక్ పెద్ద మెజారిటీతో పార్లమెంటుకు ఎన్నికయ్యారు

పాక్ - మిలెఇస్లామిక్‌పార్టీ. పీపుల్స్ యాక్షన్‌పార్టీలు ఈ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయి.

రద్దయిన పార్లమెంటులో అలియన్స్ పార్టీకి మొత్తం 144 స్థానాలకు 122 స్థానాలున్నాయి.

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కొత్త పథకం

న్యూఢిల్లీ, మే 12

దేశంలో నిరుద్యోగం చాలా పెద్దదని వేతన సమస్యల పరిష్కారానికి అత్యవసర పథకాన్ని అమలుపరచాలని జాతీయ కార్మిక సమస్యల అధ్యయన బృందం సిఫారసు చేసింది.

ప్రస్తుతం దేశంలో లభించే మానవశక్తిని అంతటా వినియోగించాలని. ఇక లభించబోయే మానవశక్తిని, దానికిగల గిరాకీని ముందుగానే ఊహించాలని. మానవశక్తి వనరులను అభివృద్ధి చేయాలని. ఆ వనరులను సక్రమంగా సంపిణీచేసి వినియోగించుకోవాలనే నాలుగు సూత్రాలకు ఈ బృందం ప్రాధాన్యతను యిచ్చింది.

ఈ బృందానికి పార్లమెంటు సభ్యుడు రాజారామ్ పాండె నాయకత్వం వహించారు.

అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలలో లాగానే భారతదేశంలోని కొన్ని కొన్ని రంగాలలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని ఆ సంఘం తెలియజేసింది.

దేశంలో వ్యాపించివున్న నిరుద్యోగ సమస్యా పరిష్కారానికి మానవశక్తిని అంతటాచేసే ఒక జాతీయ విధానాన్ని అమలు పరచాలని సిఫారసు చేసింది. అభివృద్ధిగల మానవశక్తి సర్వేనుపనిచ్చాటుచేయాలన్నది.

1961 వ సంవత్సరానికి దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రస్థాయికి చేరుకున్నదని తెలియ జేసింది తరవాత కాలంలో ఉద్యోగాలను సృష్టించే కార్యక్రమంకూడా కుంటుపడింది.

మొదటిదూడు ప్రణాళికల కాలంలో కోట్ల 15 లక్షల ఉద్యోగాలను కల్పించారు. నిరుద్యోగుల సంఖ్య 1951 లో 33 లక్షలు

హైద్రాబాద్ ఆటో రిక్షా డ్రైవర్ల సమావేశం

హైద్రాబాద్, మే 12

ఆటో రిక్షా డ్రైవర్ల యూనియన్ సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. సమావేశానికి యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. నాగేశ్వర రావు అధ్యక్షత వహించారు.

ఈ వారంలో తమకుఒకప్రత్యేక ఇన్సూరెన్సు కోరడానికి తొమ్మిదిమంది సభ్యులతో ఒక కమిటీ ఏర్పాడి, రోడ్ రవాణా అధికారులను కల్సుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

కార్మిక నాయకులు శ్రీ సత్యనారాయణరెడ్డి హత్యానిరసనకి సంతాపం వెలిబుచ్చుతూ సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది.

భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ మృతి సంతాపం తెలియచేస్తూ మరొక తీర్మానం ఆమోదించింది.

ఆర్. టి. సి. బస్సు దగ్ధం

హైద్రాబాద్, మే 11

ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన బస్సును నిన్న సాయంత్రం వరంగల్ జిలా ధర్మవరం వద్ద తెలంగాణా ఆందోళన కారులు దగ్ధం చేశారు.

నెక్కొండనుండి హనుమకొండ వెళుతున్న బస్సును ఆందోళనకారులు ధర్మవరం గ్రామంవద్ద ఆపుచేశారు. వారు బస్సు పై పెట్రోలుపోసి నిప్పంటించారని, బస్సు భాగా దెబ్బతిన్నదని ఇక్కడికి అందిన అధికార సమాచారం తెలుపుతున్నది.

హరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు స్టైపండ్ పెంపు

శ్రీ సుధాకరరెడ్డి అభినందనలు

హైదరాబాదు, మే 12

హరిజన సంక్షేమ హాస్టళ్ళలోని విద్యార్థులు తమ స్టైపండును రు. 20ల నుంచి రు. 40 లకు పెంచుదలను సాధించుకోగలిగినందుకు వారిని అభినందిస్తూ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి పెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్. సుధాకరరెడ్డి నేడొక ప్రకటన చేశారు.

తమ జీవనసౌకర్యాలను మెరుగుపరచుకోవడానికి సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థులు నిరోధితమైన పోరాటం వలికంగా ఈ పాక్షికమైన విజయాన్ని సాధించగలిగారు. కురిలంలో నిమిత్తంలేకుండా, హైస్కూళ్ళ విద్యార్థులందరితో విద్యార్థులందరికీ స్టైపండును పెంపుదలను వర్తింపజేయడానికి యింకా పోరాడవలసి ఉన్నదని ఆ ప్రకటనలో అన్నారు.

దేశవ్యాపితంగా హరిజనుల పరిస్థితి ఒకేరీతిగానున్నది అందువలన హరిజన విద్యార్థులు తమ కార్యకలాపాలను ఒక ప్రాంతం వరకు మాత్రమే పరిమితం చేయకుండా విస్తృతం చేయవలసిందిగానూ, హరిజనుల పురోభివృద్ధికి పోరాడవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

నిరుద్యోగ సమస్య

(పూర్వపు పేజీ తరువాయి)

అయితే దాన్యం అమ్మకంపై సబ్సిడీ యివ్వటానికి, దిగుమతులపై ఆధారపడి, ఆహార ధాన్య నిల్వలు పెంచుకోవటానికి, ప్రభుత్వనిర్ణయించితే అది ధరలపెరుగుదలకు దోహదం అవుతుందని అభిప్రాయపడింది.

పి. యల్. 480 క్రింద ఉభయ దేశాల మధ్య జరిగే లావాదేవీల్లో దాన్యం జరిగినా ధరలు పెరిగే అవకాశాలున్నాయి.

ద్రవ్యోల్బణ ప్రమాదం

భారతదేశంలోని అమెరికా రాయబార కార్యాలయంలో ఎనలేని రూపాయి నిధులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు శాఖ, ప్రాజెక్ట్సు విభాగము

సూపరింటెండింగ్ ఇంజనీర్,

యస్. యస్. జవహర్ కెనాల్స్ సర్కిల్, ఒంగోలు

(గుంటూరుజిల్లా) వారి కార్యాలయము

టెండరు నోటీసు

నెం. 1/1968 - 69

నీటి వేసిన పెండ్లు క్లాసు I నుండి III వరకు గల కంట్రాక్టర్ల నుండి క్రింది సంతకముచూచునిచే 17.6.1968 సాయంత్రం 4 గంటల వరకు తీసుకొనబడి అదే రోజు సాయంత్రం 4.30 గంటలకు తెరువబడును.

పనుల నెం.	పని పేరు	ఎర్నెస్టుమనీ డిపాజిట్	పేట్టుబాట్లుతో కలుపుకుని పెండలు షెడ్యూళ్ల అరీదు	కాంట్రాక్టు కాలము	కాంట్రాక్టు వర్తితి
1.	ఒంగోలు బ్రాంచి కాలువ కిలోమీటర్లు 4 23 నుండి 5 83 (మైళ్ళు 2/5+0 నుండి 3/5+0 వరకు) మట్టి త్రవ్వుట	రు. 3,400/-	రు. 20.80	6 నెలలు	ఎల్.ఎస్.
2.	—డిటో—కిలో మీటర్లు 11.35 నుండి 12 87 వరకు (మైళ్ళు 7/0+4000 నుండి 8/0+0000 వరకు.	3 500/-	20 80	6 నెలలు	ఎల్.ఎస్.
3.	—డిటో—కిలో మీటర్లు 14 08 నుండి 14 88 వరకు (మైళ్ల 8/6+000 నుండి 7/1+4000 వరకు)	2,000/-	20 80	6 నెలలు	ఎల్.ఎస
4.	దర్శి బ్రాంచికాలువ కిలో మీటర్లు 0 00 నుండి 0.30 వరకు మట్టిత్రవ్వకం (మైళ్లు 0/0 నుండి 0/4 వరకు)	10,000/-	20.80	9 నెలలు	ఎల్.ఎస్
5.	—డిటో—కిలో మీటర్లు 8.951 నుండి 9 755 వరకు (మైళ్ల 5/4+0 నుండి 6/0+0 వరకు)	7,000/-	20.80	6 నెలలు	ఎల్.ఎస్.

పెండలు డాక్యుమెంట్లకొరకు పంపు అప్లికేషన్‌తో లేబెట్టు రూల్సు ప్రకారము రిజిస్టరయిన నకళ్లు మరియు పెండలు షెడ్యూళ్ళ అరీదుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఏ బ్రాంచిలోనైనా "పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, యస్. యస్. ప్రాజెక్ట్, గుంటూరు 4" వారిపేర డ్రాఫ్టు తీసి ఆతరవాత ఈ ఆఫీసుకు 7.6.1968 నాటికిగాని అందేటట్లు చేయగలరు. ఈ ఆఫీసుకు 8.6.1968 నుండి 13.6.1968 వరకు రెండురోజులు కలుపుకుని ఆఫీసు పని చేసే అన్నిరోజులలోను ఉదయం గం. 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు లభించును. పెండలు డాక్యుమెంట్లు స్వయముగాగాని లేఖవారి అధికారముపొందిన ఏజెంటు ద్వారాగాని పొందవచ్చును. కాంట్రాక్టర్లు స్వయముగా సర్కిల్ ఆఫీసునుండి పెండలు షెడ్యూళ్ళు తీసుకుంటూనే ప్రత్యేకముగా వ్రాయనట్లయితే పెండలు డాక్యుమెంట్లు అర్హనరీ పోస్టులో పంపబడును. పెండలు డాక్యుమెంట్లు పంపులో జరిగే ఆలస్యానికి సూపరింటెండింగ్ ఇంజనీర్ యస్. యస్. కెనాల్స్ సర్కిల్ ఒంగోలు వారు బాధ్యులు కారు.

2. ఎట్టి పరిస్థితిలోను పెండలు డాక్యుమెంట్లు ఖరీదు తిరిగి ఇవ్వబడదు.

3. ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ పెండలు డాక్యుమెంట్లతో పంపవచ్చును.

4. అభివృద్ధ కల కాంట్రాక్టర్లు వారు లోగడచేసిన పనుల వివరాలు, మరియు వారి వద్ద పనిచేసే స్థితిలోవున్న మట్టిని రవాణాచేసే యంత్రాల వివరాలు, మరియు వారు రిజిష్టర్డ్ కాంట్రాక్టర్స్ అన్న వివరాలను పంపవచ్చును.

5. కాంట్రాక్టర్లు ఎవరైతే వీరఇంజనీర్ యస్. యస్. కెనాల్స్ వారివద్ద 50,000 రూపాయలు డిపాజిట్ చేసి ఉంటూ వారికి నిర్ణయించిన ఎర్నెస్టుమనీ డిపాజిట్‌లో 2/3 వంతు మాత్రమే కట్టునట్లు కన్‌సెషన్ ఇవ్వబడుతుంది.

6. ఎట్టి కారణము చూపకనే ఏ పెండలునైనా లేదా అన్ని పెండలు నిరాకరించు అధికారము సూపరింటెండింగ్ ఇంజనీర్, యస్. యస్. జవహర్ కెనాల్స్ సర్కిల్, ఒంగోలువారు కలిగివున్నారు.

7. పేపర్లు కాల్సు ప్రకారము గెలుపొందిన పెండలువారు ఒక క్వాలిఫైడ్ టెక్నికల్ ఏజెంటును ఉద్యోగములో పెట్టుకొనవలెను.

(సం.) టి. నబీసాహెబ్

ఒంగోలు. తేది: 6.5.1968.

సూపరింటెండింగ్ ఇంజనీర్, యస్. యస్. పి. సర్కిల్, ఒంగోలు

స్వదేశీయంత్రాలతో ఉక్కుఫ్యాక్టరీలు

5వ ప్రణాళికలో స్థాపించదలచినట్లు ఉక్కు శాఖామంత్రి శ్రీ పునాచా వెల్లడి

న్యూఢిల్లీ, మే 12

30 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తుల కొరతను తీర్చడానికి 5వ పంచవర్ష ప్రణాళికలో పూర్తిగా స్వదేశ యంత్రాలతో ఒకటి లేక రెండు ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పడం జరుగుతుందని ఉక్కుశాఖ మంత్రి శ్రీ సి. ఎం. పునాచా నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

అఖిలభారత ఉత్పత్తిదార్ల సంస్థ నుద్దేశించి మాట్లాడుతూ, డిమాండ్లకు అనుగుణంగా కొత్త ఫ్యాక్టరీలను స్థాపించే సమస్యను ప్రణాళికా సంఘం పరిశీలిస్తోందని శ్రీ పునాచా అన్నారు. అనుమతి లభించగానే ఏర్పాటు సన్నాహాలు ప్రారంభమౌతాయన్నారు.

కొత్త ఫ్యాక్టరీల స్థాపనకై హిందుస్థాన్ స్టీల్ హెవీఇంజనీరింగ్ కార్పొరేషన్‌కు చెందిన ఒక విభాగము అధ్యయనం జరిపిందన్నారు.

నాలుగవ ప్రణాళికా లక్ష్యాలను అధిగమించివున్న డిమాండ్లను తీర్చటానికి అదనపు ఫ్యాక్టరీలు స్థాపించవలసి వుంటుందన్నారు.

ఉత్పత్తిదార్ల కోర్కెలు

దేశంలో ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి అనువైన వాతావరణం కల్పించడానికి, లైసెన్సు పుంజాల్లు, ధరలు పంపిణీ కంట్రోళ్ళపై కంట్రోళ్ళను, పరిపాలన ఆస్థాయిని కనీస స్థాయికి తగ్గించాలని అఖిల భారత ఉత్పత్తిదార్ల సంస్థ డిమాండ్ చేసింది. ఉత్పత్తిదార్ల రెండురోజుల మహాసభ నిన్నటితో ముగిసింది.

స్వీయావలంబనకు, పెద్దఎత్తునపరిశ్రమల కల్పనకు, ఎగుమతి సామర్థ్యాన్ని విస్తృతపర్చడానికి, 1970 లో పారిశ్రామికాభివృద్ధి అన్న అంశాలపై చేసిన తీర్మానంలో బడు అంశాల కార్యక్రమాన్ని సూచించింది.

గ్రామీణ పట్టణ ప్రాంతాలలో వినియోగ వస్తువులకు అంతరంగను పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ఈ వస్తువుల ఉత్పత్తిని ఎక్కువ చేయవలసిందిగా ఉత్పత్తిదార్ల సంస్థ విజ్ఞప్తి చేసింది.

నిసిమయ వస్తువులపై ఆంక్షలు విధించే కన్నా వస్తువులు అపారంగా ఉత్పత్తిచేసే ఆర్థిక విధానాన్ని చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఎగుమతుల మనకరించే అడ్డంకుల వరిశ్రమలను స్థాపించాలని, గనులు, ఖనిజ సంపదను వెలికి తీయాలని, గ్రామీణ ప్రాంతాలలో గృహనిర్మాణం, మంచినీటి సౌకర్యాలు రోడ్డు రవాణా పరిశ్రమలను అభివృద్ధి చేయాలని, రోడ్డు నిర్మించాలని ఉత్పత్తిదార్ల సంస్థ డిమాండ్ చేసింది.

రాష్ట్రాలలో నివసిస్తున్న వివిధ రాష్ట్ర ప్రజలను రాష్ట్రాలు సమానంగా చూడాలని, అలా వీలుకాని పక్షంలో భాషా రాష్ట్రాల వ్యవస్థను మార్చుచేయాలని కోరింది.

దేశంలో ముఖ్యంగా పరిశ్రమలలో వెనుకబడిన రాష్ట్రాలలో ఏ ప్రాంతంలోనైనా పరిశ్రమలు స్థాపించడానికి పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేసింది.

ధరల పబ్లిక్‌రంగాన్ని నిరసిస్తున్నందుకు ప్రైవేటు వ్యాపారస్తులను ప్రణాళికా సంఘం డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ డి.ఆర్. గాడ్గిల్ మందలించారు.

"జాతి సంచార పరిశ్రమలపై తాను వ్యక్తిగతంగా జరిపిన పరిశీలనలో ప్రైవేటురంగం సర్వత్రా సరిగా లేదన్న విషయాన్ని గమనించానన్నారు.

పూర్తి స్వేచ్ఛా మార్కెట్ ఆర్థికవిధానం పుణ్యాన్ని ప్రైవేటురంగ అభిప్రాయాన్ని తను అంగీకరించనని డాక్టర్ గాడ్గిల్ పేర్కొన్నారు.

నాలుగో ప్రణాళికలోని ముఖ్యాంశాలను పేర్కొంటూ, వ్యవసాయంలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాధించడమే మొదటి అంశమన్నారు.

వ్యవసాయరంగంలో 5 శాతం అభివృద్ధి సాధ్యపడుతుందని తాను విశ్వసిస్తున్నానన్నారు.

నిరుద్యోగ వ్యతిరేక సత్యాగ్రహాలు

రాష్ట్ర విద్యార్థినాయకుని విజ్ఞప్తి

ఏలూరు, మే 12

నిరుద్యోగ సమస్యపై దేశవ్యాపితంగా మే 13, 14, 15. తేదీలలో ప్రభుత్వ కార్యాలయాలముందు జరిగే సత్యాగ్రహాలు వికిచెంగంసు రాష్ట్రవ్యాపితంగాజయప్రదంగా విద్యార్థులిగా విజ్ఞప్తి చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థి పెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వి. వి. ఎస్. వర్మ ఒక పత్రికాప్రకటన గావించారు. ఆ ప్రకటన యిలా వుంది.

"విద్యార్థులు - యువజనుల భవిష్యత్తు ప్రమాదకరంగా తయారై అనేక ఆందోళనలు పరిణామాలకు, పెడమార్గాలకు నడిపిస్తున్న నిరుద్యోగ సమస్యకు తీవ్రతను, ప్రభుత్వం అవలంబిస్తూన్న ఆత్మీయమైన పరిష్కార మార్గాల్ని విశదీకరించి న్యాయపూరితమైన డిమాండ్లతో అఖిల భారత విద్యార్థి యువజన పెడరేషన్లు పోరాటానికి పిలుపిచ్చాయి.

దానిలో తొలిదశ అయిన ఈ పోరాటంలో దేశం నాలుగు మూలల నుండి నిరుద్యోగ యాత్రా దళాలు బయలుదేరి అన్ని రాష్ట్రాల్లో తమ ప్రచార కార్యక్రమాన్ని ముగించుకుని మే 13 వ తేదీకి ఢిల్లీ చేరుతున్నాయి. ఈ ఆందోళనలోని రెండవభాగం మే 13 నుండి 15 వరకు పార్లమెంటుముందు, రాష్ట్ర రాజధానులోను, కళాశాలకార్యాలయాలముందు సత్యాగ్రహం, పికెటింగులు జరపడంతో ముగుస్తుంది.

అందుచేత మే 13 నుండి 15 వరకు జిల్లా కేంద్రాలలో జరిపే ఈ ఆందోళనను ఆయాప్రాంతాల కనువైన రూపాల్లో సామూహికంగా విస్తృత స్థాయిలో కొనసాగించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సందర్భంగా, విద్యార్థులు - కరవు కాలాలు ఈతరానికి ఎదురవుతున్నాయి. ప్రభుత్వ ఈ పరిస్థితిని విస్తృత ప్రజాధికంలోకి తీసుకువెళ్ళాలని. ఈ మూడు రోజుల ఆందోళనలో విద్యార్థులు యువజనులు విరివిగా పాల్గొనమని విజ్ఞప్తిచేస్తున్నాము.

సత్యనారాయణరెడ్డి స్మారక నిధికి రు. 10 వేల విరాళం

ప్రాగాటూల్సు ఎంప్లాయీస్ యూనియన్ నిర్ణయం

హైదరాబాద్, మే 12

ప్రాగాటూల్సు ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశం మే 10 వ తేదీన జరిగింది. కార్మికులనుండి 10 వేల రూపాయల విరాళాలు వసూలు చేసి కీ॥శే॥ సత్యనారాయణ రెడ్డి స్మారక నంధానికి యివ్వాలని సమావేశంలో నిశ్చయించారు.

శ్రీ జె. నిరంజన్ కార్మిక అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. 1969 జూన్ నెల వరకు ఆయన ఈ పదవిలోవుంటారు.

అప్పుడే 8 వేల రూపాయలను వసూలు చేశారు. మిగతా నాలుగు వేలను జూన్ మొదటివారంలో వసూలు చేస్తారు.

అంతకుముందు కీ॥శే॥ సత్యనారాయణ రెడ్డి జాతీయ హుస్సేన్‌ల గౌరవార్థం నగరంలో రెండు నిమిషాలపాటు మౌనాన్ని పాటించారు.

యూనియన్ కార్యదర్శి శ్రీ పి. పార్థసారథి మాట్లాడుతూ సత్యనారాయణరెడ్డి యూనియన్ అధ్యక్షులుగా పది సంవత్సరాలు వున్నారన్నారు. ఆయన అధ్యక్షులుగా ఎన్నికైనప్పుడు ప్రాగాటూల్సు కార్మికుల కనీస వేతనాలు రు. 50 లు మాత్రమేనని. శ్రీ సత్యనారాయణరెడ్డి కృషివల్ల జీతాలను రు. 150 కి పెంచటం జరిగిందన్నారు. ఆయన మరణం వల్ల మనం గొప్ప లీడర్ యూనియన్ నాయకుని పోగొట్టుకున్నామన్నారు. ఆయన మనందరికి కొనసాగించాలని.

చావన్‌తో చర్చలకు తిరస్కృతి

(1వ పేజీ తరువాయి)

ప్రభుత్వం చేయుట్లో వుంటే ఆ పట్టాన్ని సమర్పించి ప్రెసిడియానియంలో సహా ప్రజాతంత్ర, అభ్యుదయకర భావాలపైన, సంస్థలపైన ఉపయోగిస్తారని వాడు తెలిపాడు. "ఇటువంటి పిచ్చ యాత్ర్ని తర్కించడానికి కూడా మేము అంగీకరించం. దీపపు నిర్వరిచిన సమావేశానికి మేము పోతాం కావడం లేదు"అని ఆ లేఖలో తెలిపాడు.

కమ్యూనిస్ట్ పార్టీలను బహిష్కరించాలట!

శ్రీచావన్‌తో స్వతంత్రపార్టీ నాయకుల సంభాషణలు

న్యూఢిల్లీ, మే 12

మార్క్సు కమ్యూనిస్టు పార్టీలపైన కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించాలని నే డిక్కడ చావన్‌తో జరిగిన సంభాషణలో స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీయుతులు ఎన్.జి. రంగా దయాయ్ పటేల్, యం. ఆర్. మసానీ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

నక్సలైటు వాదుల కార్యక్రమాలను అణచే సమస్యపై తగు చట్టం తెచ్చే విధయమై చర్చలు జరపడానికి హోం మంత్రి శ్రీ చావన్ వివిధ పార్టీలనాయకులకు ఆహ్వానాలు పంపించారు.

పశ్చిమ బెంగాల్ బందును బహిష్కరించిన ప్రభుత్వం ప్రోత్సహించిన సందర్భంగా కేంద్రం పైఖరి బలహీనంగా ఉన్నదని శ్రీ రంగా ఆరోపించారు.

మూడు కమ్యూనిస్టు పార్టీలమధ్య తేడాను చూడాల్సిన అవసరంలేదని. వాటిని నిషేధించడానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకరావాలని స్వతంత్రపార్టీ నాయకులు కోరారు.

మార్క్సిస్టుపార్టీచే బహిష్కరణ

శ్రీ చావన్ ఏర్పాటుచేసిన సంభాషణలో పాల్గొనడానికి కమ్యూనిస్టు పార్టీతో పాటు మార్క్సిస్టుపార్టీకూడా తిరస్కరించింది.

రెండు కారణాలవలన సంభాషణలో తమ పార్టీ పాల్గొనలేక పోతున్నదని మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్ హోంమంత్రి శ్రీ చావన్‌కు రాసిన లేఖలో తెలిపారు.

నక్సలైటు వాదులవలన ఎదురైన సమస్యను చట్టం అనే ఆయుధంద్వారా పరిష్కరించవలసిందని తమ పార్టీ విశ్వసిస్తున్నది. అన్ని ప్రతిపక్ష పార్టీలతో క

రేడియో
బుధవారం మే 14
క్రీ 1991 ★ సౌరం 24

గిరిజన భూములను దురాక్రమణ

ఎవరివి వారికి అప్పగించాలని అడ్డతీగెల రైతుమహాసభ డిమాండ్

అరకులోయ, మే 12

ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల భూములను దురాక్రమణ చేసుకొన్న వారిని తొలగించి ఎవరి భూములు వారికి అప్పజెప్పాలని అడ్డతీగల ఏజెన్సీ రైతు మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

తూర్పుగోదావరి జిల్లా, అడ్డతీగెల సమితికి చెందిన మల్లవరం మామిళ్ళగొ లో ఈ నెల 6 వ తేదీని ఉదయం గ్రంథాలయ వారిత్సవం, రాత్రి శ్రీ అల్లూరి సీతారామరాజు స్మారకోత్సవ బహిరంగసభ వంగాయితీ సమితి అధ్యక్షులు శ్రీ ఎదాల వీర్రాజు అధ్యక్షతను జరిగినవి.

బి. డి. ఓ. శ్రీ గుణ్ణం సత్యనారాయణ, జిల్లా గ్రామోద్యోగసహకారసంఘముల శ్రీ పునబాటి వెంకటేశ్వర్లు, శ్రీ పాలవర్ల పెనగ రామన్న, (మాజీ ఎం. ఎల్. ఎ) విద్య యొక్క అవశ్యకత, సాధకబాధకాలు, ఏజెన్సీలో విద్యాభ్యాసం ఏ విధంగా ఉండాలి అనే విషయాలు మాట్లాడారు.

ఆదే సందర్భములో మన్యా హ్నం శ్రీ చెక్కా జక్కయదొర అధ్యక్షతను ఏజెన్సీ రైతుమహాసభ కూడా జరిగింది. అడ్డతీగెల, మితిపాలెం, మునకనగెడ్డ, దుస్సులపాలెం, లక్ష్మీపురం, నిమ్మలపాలెం, మల్లవరం, మామిళ్ళు మొదలైన గ్రామాల నుండి దరిదాపు 100 మంది సభికులు హాజరయ్యారు. ఇందులో 30 మంది పాలికాపులు హాజరు కావటం ఒక ప్రత్యేకత.

జిల్లా రైతుసంఘ నాయకులు శ్రీ రెడ్డి కొండలరావు రాజమండ్రి బ్యారేజి, ఏలేరు రిజర్వాయరు, ఏజెన్సీ పెట్టి జాలూకాలోని మంచినీటి కరువు, చిన్నసిటి వనరులు నిర్మాణంలో ప్రభుత్వ అవలంబిస్తున్న అశ్రద్ధను గురించి, తక్షణకర్తవ్యం గురించి వివరించారు.

తీర్మానాలు

ఏజెన్సీ ప్రాంతంలో ప్రతిపాదిత రాయితవ్వనివడిగా తగులుతుంది కొంటబ్రేవవర్కర్లిల్లు ఉపయోగించి ప్రతి గ్రామానికి ఒక మంచినీటి బావి త్రవ్వించాలనివారనీ, గన్నవరం, కెట్టవల్లి కర్రియ, మద్దిగెడ్డ, వండులగెడ్డ మొదలైన కాలవలకు ఆడ్డకట్లు కట్టించాలనీ, పేసరమిల్లు పెదురు కూపులలో 20 పెదురు ముక్కలు కట్టకు 80 పైసలు ఇవ్వాలనీ బీడీ ఆకులు 100 కట్టకు 10 పైసలు ఇవ్వాలనీ, పాలికాపులకు 12 బస్తాలు గిరిజనులలో జీతాలు ఇవ్వాలని తీర్మానాలు చేశారు.

అనంతరం 17 మందితో మూడవ కమిటీని ఎన్నుకోవటం జరిగింది.

వెల్లడి ప్రాంతం భూస్వాముల అగడం

అడ్డతీగెలలో ఈ నెల 7 వ తేదీ రాత్రి అడ్డతీగెల వంగాయితీ అధ్యక్షులు మడకా వీరాస్వామి, మరికొందరు వెల్లడి ప్రాంతం నుండివచ్చిన భూస్వాములు కలసి రమ్మన్నైన రైతుమహాసభకు హాజరైన పాలికాపులను వంగాయితీ కార్యాలయంలోకి నుంచి మాటలతో నిరిపించి అకస్మాత్తుగా, రిజర్వు పోలీసుల చేత దాడి చెయ్యించి, కొట్టించటమే కాకుండా సుమారు 20 మంది పాలికాపులను పోలీస్ లాకప్‌లో బంధించి, మిగిలిన పాలికాపుల కొరకు గాలిస్తున్నారు.

8 వ తేదీ మధ్యాహ్నం వంగాయితీ సమితి అసిసుపద్ద రైతుసంఘ కార్యకర్తలు హనుమంతు, సత్యనారాయణ, గోము బాలరాజు పాలికాపుల భార్యలు వచ్చి జరిగిన విషయాలు చెప్పుకొను చుండగా ప్రెసిడెంటు వీరాస్వామి వారిని సుద్దులాడు. మేడి సత్తిరాజు మొదలయిన ఇంకొంత అట్టుతో వచ్చి శ్రీ లను చెరక గొట్టి నాన దుర్భాషలాడటం జరిగింది.

ఇంకా పాలికాపుల యొక్క భార్యలు అంటే కాజెం గంగయ్య భార్య పన్యా సమ్మను, కొందరు పాలికాపులను విధ్వంసకరిగా నడిరోడ్లమీద చెప్పులతోను, కర్రలతో కొట్టారు.

అమాయక రైతులను మోసగిస్తున్న తీరు

అడ్డతీగెలలో ఉంటున్న కొందరు వెల్లడి భూస్వాములు ఆ చుట్టుపక్క గ్రామాలలో వందలాది ఎకరాల భూములు అమాయక రైతులను మోసగించి పట్టుపడుచుగా కాజేస్తున్నారు. రూపాయి పెట్టుబడి పై కుంటారు. రెండు మూడాలు దొరుగక తప్పదు కొంటారో. మరుసటిరోజుతో ఒక్క గింజ కూడా కట్టంలో మిగలకుండా కాజేస్తున్నారు.

పాలికాపులుగా మారిపోయిన అమాయక రైతులమీద బాకీలు పెంచి, వారి చేత వెళ్ళకాపిస్తు మోయించి, పుల్లలమోపులు నరికించి, ఆకులిపారికి పంపించగా వచ్చిన సొమ్ము 20 లేక 25 రూపాయల వరకు వారానికి బాకీ తెస్తే ఆ డబ్బు వీరు తీసుకొని వారానికి 3 లేక 4 రూపాయలు వారికి తీరంగా ఇస్తూ ఉంటారు. పాలికాపును పెట్టుకొనే రైతులు వారానికి 4 కుందాలు ధాన్యం ఇస్తామని పెట్టుకొని ఆ పాలికాపును ఏ బట్టలేదో రోజుకు రూపాయి, రెండు రూపాయిలు వారాలు కట్టి బాకీలు పెంచి, గింజలకు బదులుగా 4 లేక 5 రూపాయిలు మాత్రం ఇస్తూ ఉంటారు.

ఒకవేళ గింజలు ఇవ్వనా ఇంటికితీసుకెళ్ళి కొరితే వుండనికి 3 రెట్లు అవుతారు. ఆ పాలికాపులను కాత్రంగాళ్ళు పిల్లలుండేటంతా పీడిస్తూ ఎలుపులకంటే హీనంగా కొడుతూ ఉంటారు.

భూస్వాములకు పోలీసు మద్దతు

అడ్డతీగెలలో పోలిన ఈ దోపిడీ పట్ల ప్రజలలో ఆసంతృప్తి పెరుగుతుంది.

ఎ. పి. టి. యు. సి. కార్యవర్గ సమావేశం

హైదరాబాద్‌లో ఈనెల 24,25 తేదీల్లో

హైదరాబాద్, మే 11

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఈనెల 24, 25 తేదీలలో హైదరాబాద్‌లో ఏ. పి. ఎన్. ఆర్. టి. సి ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో జరుగుతుందని ఏ. పి. టి. యు సి అధ్యక్షులు శ్రీ తోట్ల భద్ర సత్యనారాయణ నేడొక ప్రకటనలో తెలిపారు.

సమావేశం 24 వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రారంభించబడుతుంది.

ట్రేడ్ యూనియన్లలో ప్రస్తుత పరిస్థితి, కార్యవర్గ కోర్కెలు, ప్రభుత్వ ఉద్యోగులు, వారి ఆందోళన, 4వ ప్రణాళిక అంశాలు, శ్రీ సత్యనారాయణరెడ్డి మృతివల్ల ఏర్పడిన ఏ. పి. టి. యు. సి. ప్రధానకార్యదర్శి స్థానం పూర్తిచేయటం, తదితర విషయాలపై చర్చలు జరుగుతాయి.

తెలంగాణా రక్షణల అమలుకు రాజ్యాంగ సవరణకై విజ్ఞప్తి

అఖిలభారత గ్రామసేవకుల, సేవికల సమాఖ్య తీర్మానం

తెనాలి మే 11

తెలంగాణా ఉద్యోగుల రక్షణలు అమలుకై రాజ్యాంగాన్ని సవరించాల్సిందిగా భారత ప్రభుత్వాన్ని కోరాలని అఖిలభారత గ్రామసేవకులు, సేవికల సమాఖ్య జాతీయ సమితి విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశం ఢిల్లీలో న్యూఢిల్లీలో జరిగిన సందర్భంగా సమాఖ్య విధానంలో సమస్యలపై చర్చించి వివిధ తీర్మానాలు చేసింది. ఈ సమావేశానికి సమాఖ్య అధ్యక్షులు శ్రీ వి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

తమ సమస్యల పాదనకై ఒక నిర్మాణాత్మకమైన వర్తనతో ఐక్యంగా వుండాలని ఆయన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ క్యామసుందర్ వార్షిక నివేదికను సమర్పించారు.

దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి 100 మంది ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొన్నారు.

సమాఖ్య అధ్యక్షులు శ్రీ వి. వి. రావు నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం కమ్యూనిటీ డెవలప్‌మెంట్, సహకారశాఖ రాష్ట్రమంత్రి శ్రీ ఎం. ఎస్. గురుమూర్తి వద్దకు రాయవారంపెళ్ళిన విషయాన్ని ప్రస్తావిస్తూ తమకు కోర్కెల కనుగుణంగా మంత్రి హామీ ఇచ్చారని వివరించారు.

తదనంతరం అధ్యక్షులుగా శ్రీ వి. వెంకటేశ్వరరావు (ఆంధ్ర), ఉపాధ్యక్షులు శ్రీ గురుదయాల్‌సింగ్ గిల్ (పంజాబ్), శ్రీమతి చిన్నయి చౌదరి (పశ్చిమబెంగాల్), ప్రధాన కార్యదర్శిగా శ్రీ క్యామసుందర్‌దాస్ (ఒరిస్సా), కార్యదర్శులుగా శ్రీయుతులు రాజేంద్ర ప్రసాద్ శర్మ (బీహార్), రజ్జు, వి. సింగం (మహారాష్ట్ర), కోశాధికారిగా శ్రీ మహ్మద్ ఇస్మాయిల్ (మద్రాసు)లతో నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది.

పదవీ విరమణ వయస్సు పెంచమనుట సమంజసం కాదు

పాత గన్నవరం సమితి అధ్యక్షుని ఉవాచ

ఆంధ్రపత్రిక, మే 11

యువకులకు ఉద్యోగావకాశాలను తగ్గించుకుంటూ వచ్చిన విరమణ వయస్సు పెంచమంటూ వృద్ధులు ఆందోళన చేయటం సంసంజసం కాదంటూ పి. గన్నవరం ఉపాధ్యాయ సభకు అధ్యక్షత వహించిన సమితి అధ్యక్షులు శ్రీ బి. వి. సత్యనారాయణమూర్తి ప్రసంగం కావించారు.

తూర్పుగోదావరి జిల్లా పాత గన్నవరం సమితి ప్రాథమికోపాధ్యాయ సంఘ వార్షిక మహాసభ ఇటీవల పి గన్నవరంలో జరిగింది. ప్రతినిధుల సమావేశానికి శ్రీ ఎస్. లక్ష్మీనారాయణగారు అధ్యక్షత వహించారు సమితి మేనేజరు శ్రీ వి. ఎల్. ఎన్. మూర్తి ప్రారంభించారు. ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య వృత్తికి సంబంధించి తెలిపే తీర్మానాన్ని శ్రీ దీన మన మన ప్రవేశపెట్టారు.

తర్వాత అనంతరం సమితి ఉపాధ్యాయ సంఘానికి శ్రీ టి. వెంకటనారాయణమూర్తి, శ్రీ ఎస్. లక్ష్మీనారాయణగారు అధ్యక్ష కార్యదర్శులుగా మరి 21 మంది సభ్యులుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

విషాహారంతిని 5 ఆవులు, ఒకగేదె నష్టం

విజయనగరంలో

విజయనగరం, మే 11

విజయనగరంలో విషాహారంతిని 5ఆవులు ఒక గేదె తర్వితోగా ఇంకా 5 గేదెలు, 8 ఆవులు చికిత్స పొందుతున్నవి.

5 వ తేదీన మొత్తం నగరంలో పశువులు మందకువెళ్ళి తిరిగి సాయంత్రం 8 గంటలకు ఇంటికి వచ్చినవి. ఆ వెంటనే శ్రీ కంగర్ల లక్ష్మీనారాయణ 2 శేర్లు ఆవు, ఒక ఒంగోలు ఆవు ఇంకొకటి 2 ఆవులు ఒక గేదె చనిపోయినవి.

మిగిలిన పశువులు 5 గేదలు 8 ఆవులు చికిత్స నిమిత్తం పశువుల ఆసుపత్రికి తీసుకువెళ్ళినారు.

చనిపోయిన పశువులను ఆ పశువులకాపరి కొందరు హరిజనులకు అమ్మగా వారు వాటిని కోసిన మాంసం మరికొందరికి అమ్మినారనీ, పశువులను కోసిన సందర్భంలో ఆ మాంసం తిన్న సుమారు 15 కుక్కలు అక్కడి కక్కడనే చనిపోయినవని తెలుస్తున్నది. ఈ విషయం తెలుసుకుని మున్సిపల్ వైద్యులు అనీసు కానిటరీ సిబ్బంది, ఆ ప్రదేశానికి వెళ్ళి ఆ మాంసం ఎవరికి అమ్మకూడదని, తినకూడదనిచెప్పి ఆ మాంసాన్ని స్వాధీనం చేసుకుని భూమిలో కప్పబడినది.

చనిపోయిన ఆవులలో రెండు దెబ్బలు 4 వేల రూపాయలని, మిగిలిన పశువులు సుమారు రు. 3 వేలు విలువ వుండగా అంటున్నారు.

విషాహారం మందకు వెళ్ళిన ప్రదేశంలో తిని వుండాలని అనుకొంటున్నారు.

చనిపోయిన పశువుల ముఖ్యమైన అవయవాలను వైద్య నివేదికకు పరీక్షల నిమిత్తం డాక్టర్ శ్రీ విశ్వేశ్వరరావు పంపినారని అంటున్నారు.

కాకినాడలో పంచదార కార్డులు

పాతవాటితో నిమిత్తం లేకుండా ఇవ్వాలని అభ్యర్థన

కాకినాడ, మే 11

కాకినాడలో వంటదార కార్డులు పాతవి తీసుకొని క్రొత్తవి ఇస్తున్నారు. కాని పాత కార్డులు దాలమందివద్దలేవు. కొంగుముడి పడినారు. వ్యాపారస్థులు వాడుకు తీసుకున్నారు తెలుస్తోంది.

సమ్మలపేట గ్రామంలో వ్యాపారస్థులు పాతకార్డులన్నీ తీసుకున్నారు. మిగిలిన కార్డులు ఇటీవల అగ్నిప్రమాదంలో కాలిపోయినవి.

కాని పాతకార్డులతో నిమిత్తం లేకుండా కొత్తకార్డులు ఇవ్వవలసినదిగా గాకినాడ రేషనింగు ఇన్‌స్పెక్టరు, సివిల్ సప్లయీస్ తహసిల్దారు మెమోరాండం ఎంపు తున్నారు.

కమ్యూనిస్టుపార్టీకి పెండ్లి కానుకలు

నామ్సుకోల, మే 12

సామర్లకోట పట్టణ కమ్యూనిస్టు సమితి సభ్యులు, పంచదార కార్మికసంఘ కార్యదర్శి శ్రీ విజ్ఞా వెంకట్రావు తన జ్యేష్ఠపుత్రిక అమ్మాజీకి, శ్రీ సత్యనారాయణకు ఇచ్చి వివాహం చేసిన సందర్భంలో కమ్యూనిస్టు పార్టీకి రు. 5 లు విరాళంగా యిచ్చారు.

నూజివీడులో

క్రిష్ణాజిల్లా నూజివీడు జాలూకా తర్కపల్లిలో శ్రీ కూచిపూడి వేదయ్య మనుమరాలు నాగకోమలిని, శ్రీ తుమ్మల పుల్లయ్యకిచ్చి మే 7 వ తేదీ హైస్కూలు జరిపించిన సందర్భంలో శ్రీ కూచిపూడి వేదయ్య జాలూకా కమ్యూనిస్టుపార్టీకి అర్థరూపాయి నగదు కానుకగా యిచ్చారు.

అచ్చంపేటలో చేనేతకార్మికుల మజూరీ పెరుగుదల

అచ్చంపేట, మే 11

గుంటూరుజిల్లా, నర్సారావుపేట జాలూకా అచ్చంపేట గ్రామంలో చేనేత కార్మికులు, మజూరీలు పెంపుదలకై సమ్మెచేసిన ఫలితంగా వ్యాపారస్థులు చేనేత కార్మికుల కోర్కెలను ఆమోదించారు. వ్యాపారస్థులు తమచే ఒకటికి 0.50 పి. పైచున మజూరీ పెంచుటేగాక, నడుగులు పోసేవారికి, నడుగులు చేసేవారికి కూడ మజూరి పెంచారు.

చక్కెర ఉత్పత్తుల పెంపుకు కృషి

శ్రీ జగ్జీవన్‌రామ్ ఉవ్వోద

న్యూఢిల్లీ, మే 10

లక్ష్యమైనంత చెరకును మిల్లులు సేకరించాలని ఒప్పందం (నికరం చెరకు ఉత్పత్తిదారులకు క్వింటాలుకు రు. 10 కొన్నిన రేటు యివ్వాలని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడు చెరకు మిల్లు యజమానులను కోరారు.

అఖిల భారత చక్కెర మిల్లుల అసోసియేషన్ 38 వ వార్షికోత్సవానికి శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రారంభోత్సవం జరిపారు.

ఉత్సవంలో మాట్లాడుతూ శ్రీ రామ్ ప్రస్తుత చెరకు ఉత్పత్తుల రుష్ట్యా 38 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి కావచ్చునని, ఇది 1965 - 66 ఉత్పత్తుల కంటె తక్కువని చెప్పారు. విదేశీ దాదులకి సౌలభ్యంగా దొరకేటట్లు, జాతీయ అవసరాలకు తగినట్లు మనం ప్రతిసారా చెరకు ఉత్పత్తులను పెంచాలని ఆయన కోరారు.

క్వింటాలుకు 10 రూ॥ చెల్లించాలనే ఖండికాలాన్ని కాలదాటి కొంతమంది ప్యాక్టరీ యజమానులు చెరకు ధరను తగ్గించటాన ధర్నాల్లో శ్రీ జగ్జీవన్‌రామ్ తన విచారాన్ని వ్యక్తపరచారు.

చెరకు ఉత్పత్తిదారులకు క్వింటాలుకు 10 రూపాయలు చెల్లించినందువల్ల నష్టపడే మిల్లు యజమానులకు ప్రభుత్వం ప్రతిఫలం యిస్తుందని శ్రీ జగ్జీవన్‌రామ్ చెప్పారు.

ఐ. ఎన్. టి. యు. సి. విచ్ఛిన్నకర పాత్ర

కర్నూలు మెడికల్ ఎంప్లాయీస్ సభలో పలువురి ఖండన

కర్నూలు, మే 12

కర్నూలు జనరల్ ఆసుపత్రి కార్మికవర్గంలో చీలికలు సృష్టించేందుకు జాతీయ ట్రేడ్‌యూనియన్‌వారు పడే పాట్లను ప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ జీవరత్నం ఇచ్చట తీవ్రంగా విమర్శించారు.

కర్నూలు జనరల్ ఆసుపత్రి మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్‌బాడీ సమావేశం మే 8 వ తేదీ జరిగింది. శ్రీ ఎల్లప్ప నేతృత్వ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశానికి ఆహ్వానించబడిన ప్రభుత్వ ట్రేడ్ కార్మిక నాయకుడు శ్రీ సత్యనారాయణరాజు, కార్మికులు ఐక్యంగా వుండాలని అన్నారు.

కడపజిల్లా మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరెడ్డి ఆసుపత్రి పెరువల జరిగే తుటలన్నీ కూడా ఉద్యోగులు అధ్యయనం చేయాలని కోరారు.

ఆసుపత్రి పనివారు పడే బాధలను పాత్రకు బాధకాలను గురించి కూడా ఆయన ప్రసంగించారు.

కర్నూలుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వై. స్వామిరెడ్డి ప్రసంగిస్తూ పట్టణంలో అన్ని కార్మిక సంఘాలు జరిపే పోరాటాలకు కమ్యూనిస్టుపార్టీ తన అండదండ లందిస్తుందని తీర్మానించారు.

కోదాడు హైస్కూలులో గుర్తు తెలియని శవం

కోదాడు, మే 11

హుజూర్‌నగర్ జాలూకా కోదాడు హైస్కూలు వెనుక పాతిక పాతిక రాతి సంవత్సరాల క్రితం కట్టుకొని వదిలేసుకొని ఈ నెల 1 వ తేదీన 40 సంవత్సరాల వయస్సుగల వ్యక్తి మరణించినాడు.

శవం కాళ్ళు నేలకు అని వున్నందున పాత ప్రక్కన వున్న రాతిస్థంభాల ప్రక్కన ఆ శవం మామూలుగా మరిచి నిలుచున్నట్లుగా కనిపించింది. ప్రక్కనే వున్నటువంటి పై అతను వక్కపేసుకున్నట్లున్నది.

పోలీసులు సంఘటనాస్థలిని పరిశీలించారు. (పి.పి)

దేశాధ్యక్షునిగా హరిజనుని నియామకం

డి. యం. కె. సభ్యుని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 10

హరిజనుడు కేరళ్యక్షునిగా ఎన్నికయ్యేట్టు ప్రయత్నించాలని డి. యం. కె సభ్యులు శ్రీ జి. ఎ. అన్నన్ నేడు రాజ్యసభలో గట్టిగా అధ్యక్షుడ్డారు. అధికార విధులపై మాట్లాడుతూ శ్రీ అన్నన్ కేరళ్యక్షులుగా ఒక హరిజనుని ఎన్నుకోవాలని శ్రీ గాంధీ కోరుకుంటే, నేనని అన్నారు.

రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా చేయాలి

కావలి తాలూకా వివిధ గ్రామాల వ్యవసాయ కార్మిక మహాసభల డిమాండ్

కావలి, మే 11

ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని ఖండిస్తూ, ఆ నినాదానికి కారణభూతమైన శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా చేయాలని తెలంగాణా రక్షణలు బలిష్టంగా అమలు జరపాలని డిమాండ్‌చేస్తూ, కావలి తాలూకా నాగులవరం, చింతలగిరివారి ఖండ్రిక గ్రామాల వ్యవసాయ కార్మిక మహాసభలు తీర్మానించాయి.

నాగులవరం, చింతలగిరివారి ఖండ్రిక గ్రామాలకు ఉత్తర దిక్కుగావున్న చిత్రగుండ రిజర్వు ఫారెస్టులో సాగుకు లాయికి అయిన 400 ఎకరాల భూమిని ఈ రెండు గ్రామాల హరిజన, గిరిజన, అనుంధకీయ, వడియ, నవుడు, తదితర పేదలకు సాగు కిస్తాలని జిల్లా కలెక్టరుకు, పాలెట్టుగారు వారికి కోరుతూ మరో తీర్మానం చేశారు.

నాగులవరం పంచాయితీ ఏరియాలో సాగుకు లాయికి అయిన సుమారు 800 ఎకరాల భూమిని పేదలకి పంచివ్వని పక్షంలో 1964 లో జరిగిన వంద్యాతీలో వున్నట్టుగా తీర్మానించారు. ఆ భూమిని యీ రెండు గ్రామాల పేదలకు సాగుకు యిస్తామని అధికారులను కోరుతూ యీ మహాసభలు తీర్మానించాయి.

ప్రముఖ ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి, రాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్ మృతికి యీ మహాసభలో గార వంతాపాన్ని తెలియజేశారు.

కావలి తాలూకా నాగులవరం గ్రామ వ్యవసాయ కార్మిక మహాసభ, నాగులవరం గ్రామ ఆదురతీయవాడలో ఈ నెల 4 వ శ్రీ నందిపాటి రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘార్యక్షులు శ్రీ బొడిగెర్ల గంగయ్య, కార్యదర్శి శ్రీ పేకల జానీం, నాగులవరం పంచాయితీ సర్పంచ్ శ్రీ మునగాల శంకరారెడ్డి, పంచాయితీ సభ్యులు శ్రీ పోలిశెట్ల మనోహరం, పీతల రత్తయ్య, శ్రీమతి మునగాల పెంతమ్మ పాల్గొన్నారు.

ప్రతినిధులు నలుగురు శ్రీయుతులు మొత్తం 150 మంది హాజరయ్యారు.

వ్యవసాయ కార్మిక సంఘాలను పటిష్టం చేసుకోవలసిన అవసరాన్ని గురించి శ్రీ గంగయ్య వివరించారు.

నాగులవరం పంచాయితీలో చేసిన కృషిని సర్పంచ్ శ్రీ మునగాల శంకరారెడ్డి మాట్లాడారు.

స్వాతంత్ర పంచాయితీ సభ్యులు శ్రీ పాలిశెట్ల మనోహరం గ్రామంలో కార్మిక ఐక్యత, స్థానిక పరిస్థితులు గురించి వివరించారు.

తదనంతరం గ్రామ సంఘ అధ్యక్షులుగా శ్రీ పేకల జానీంగారు సాహెబ్, ఉపాధ్యక్షులుగా శ్రీ పులవర్తి కోటయ్య, కోశాధికారిగా శ్రీ మనువు లేటి వెంకటస్వామి, కార్యదర్శిగా శ్రీ నందిపాటి రామయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీయులకుల మల్లయ్య, మరో 4గురు కార్యవర్గంగా ఎన్నుకోబడ్డారు.

చింతలగిరివారి ఖండ్రిక వ్యవసాయ కార్మిక మహాసభ

కావలి తాలూకా చింతలగిరివారి ఖండ్రిక వ్యవసాయ కార్మిక సంఘ మహాసభ ఈనెల 6 వ తేదీన శ్రీ మునగాల చిన రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

మొత్తం 50 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రతినిధులు నలుగురు తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ మనగాల పెంచయ్య అధ్యక్షత వహించారు. ఈ సభకు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ పేకల జానీం, సర్పంచ్ సభ్యులు శ్రీయుతులు చేగిరెడ్డి సుబ్బారెడ్డి, పోలిశెట్ల మనోహరం హాజరయ్యారు.

తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కృషిని వివరిస్తూ, ఆంధ్రప్రదేశ్ సమైక్యత ద్వారానే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపగలవని, తెలంగాణా పోస్టులు కోసులను ఖండిస్తూ శ్రీ పేకల జానీం మాట్లాడారు.

తీర్మానాలు చేసిన అనంతరం గ్రామ సంఘం అధ్యక్షులుగా శ్రీ మేలంగి చినకొండయ్య, కార్యదర్శిగా శ్రీ పోలిశెట్ల మనోహరం, మరో నలుగురు కార్యవర్గ సభ్యులుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

పశ్చిమ ఇరియన్ పరిణామాలపై ఉభయాంట్ ఆందోళన

బరాన, మే 10

పశ్చిమ ఇరియన్‌లో ఇటీవల జరిగిన హింసాత్మక చర్యలు, ఇతర సంఘటనలు ఆక్షేపణీయం. ఇందుకు నిమిత్తం సంబంధిత ప్రభుత్వాలు కలగిస్తామేనన్న ఆందోళనను బరాన ప్రధాన కార్యదర్శి ఉభయాంట్ వ్యక్తపరిచారు.

ఆ సంఘటనలకు గల కారణాలను వివరించి వివరించిందిగా పశ్చిమ ఇరియన్‌లోని బరాన మహాసభను ఉభయాంట్ కోరారని బరాన సర్వులాలయ్ నిన్న ప్రకటించింది.

అందు ఇండోనేషియాలోనే వుండాలనీ, నీకు స్వతంత్రత్వ కాంక్షలు అన్న పశ్చిమ పాపువ్వు ఇరియన్‌లో నిశ్చయం యోగ్యమవుతున్నాయి.

బరాన కోరిన ఇండోనేషియా ప్రతినిధితో ఈ ప్రకటనల విషయమై ఉభయాంట్ సంప్రదింపులు జరిపారు.

రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా చేయాలి

కావలి తాలూకా వివిధ గ్రామాల వ్యవసాయ కార్మిక మహాసభల డిమాండ్

కావలి, మే 11

ప్రత్యేక తెలంగాణా నినాదాన్ని ఖండిస్తూ, ఆ నినాదానికి కారణభూతమైన శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా చేయాలని తెలంగాణా రక్షణలు బలిష్టంగా అమలు జరపాలని డిమాండ్‌చేస్తూ, కావలి తాలూకా నాగులవరం, చింతలగిరివారి ఖండ్రిక గ్రామాల వ్యవసాయ కార్మిక మహాసభలు తీర్మానించాయి.

నాగులవరం, చింతలగిరివారి ఖండ్రిక గ్రామాలకు ఉత్తర దిక్కుగావున్న చిత్రగుండ రిజర్వు ఫారెస్టులో సాగుకు లాయికి అయిన 400 ఎకరాల భూమిని ఈ రెండు గ్రామాల హరిజన, గిరిజన, అనుంధకీయ, వడియ, నవుడు, తదితర పేదలకు సాగు కిస్తాలని జిల్లా కలెక్టరుకు, పాలెట్టుగారు వారికి కోరుతూ మరో తీర్మానం చేశారు.

నాగులవరం పంచాయితీ ఏరియాలో సాగుకు లాయికి అయిన సుమారు 800 ఎకరాల భూమిని పేదలకి పంచివ్వని పక్షంలో 1964 లో జరిగిన వంద్యాతీలో వున్నట్టుగా తీర్మానించారు. ఆ భూమిని యీ రెండు గ్రామాల పేదలకు సాగుకు యిస్తామని అధికారులను కోరుతూ యీ మహాసభలు తీర్మానించాయి.

ప్రముఖ ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి, రాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్ మృతికి యీ మహాసభలో గార వంతాపాన్ని తెలియజేశారు.

కావలి తాలూకా నాగులవరం గ్రామ వ్యవసాయ కార్మిక మహాసభ, నాగులవరం గ్రామ ఆదురతీయవాడలో ఈ నెల 4 వ శ్రీ నందిపాటి రామయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘార్యక్షులు శ్రీ బొడిగెర్ల గంగయ్య, కార్యదర్శి శ్రీ పేకల జానీం, నాగులవరం పంచాయితీ సర్పంచ్ శ్రీ మునగాల శంకరారెడ్డి, పంచాయితీ సభ్యులు శ్రీ పోలిశెట్ల మనోహరం, పీతల రత్తయ్య, శ్రీమతి మునగాల పెంతమ్మ పాల్గొన్నారు.

ప్రతినిధులు నలుగురు శ్రీయుతులు మొత్తం 150 మంది హాజరయ్యారు.

వ్యవసాయ కార్మిక సంఘాలను పటిష్టం చేసుకోవలసిన అవసరాన్ని గురించి శ్రీ గంగయ్య వివరించారు.

నాగులవరం పంచాయితీలో చేసిన కృషిని సర్పంచ్ శ్రీ మునగాల శంకరారెడ్డి మాట్లాడారు.

స్వాతంత్ర పంచాయితీ సభ్యులు శ్రీ పాలిశెట్ల మనోహరం గ్రామంలో కార్మిక ఐక్యత, స్థానిక పరిస్థితులు గురించి వివరించారు.

తదనంతరం గ్రామ సంఘ అధ్యక్షులుగా శ్రీ పేకల జానీంగారు సాహెబ్, ఉపాధ్యక్షులుగా శ్రీ పులవర్తి కోటయ్య, కోశాధికారిగా శ్రీ మనువు లేటి వెంకటస్వామి, కార్యదర్శిగా శ్రీ నందిపాటి రామయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీయులకుల మల్లయ్య, మరో 4గురు కార్యవర్గంగా ఎన్నుకోబడ్డారు.

తేరళ ప్రయివేటు కళాశాలల మూసివేత

విశ్వవిద్యాలయ చట్టం అమలును నిరాకరిస్తూ

కొచ్చిన్, మే 10

ప్రయివేటు యజమానులు నిర్వహిస్తున్న అన్ని, పైన్యు, ప్రయివేటు కళాశాలలు 1969 జేకళ విశ్వవిద్యాలయ చట్టం క్రింద తమ చేయడానికి నిరాకరించాయి. 67 కేరళ విశ్వవిద్యాలయాల చట్టానికి ప్రయివేటు కళాశాలల యజమానులు నూరింటికన్నా ఎక్కువ అమలు జరిగేవరకు తమ కళాశాలలను మూసివేస్తామని.

ఈమేరకు ఒక సమావేశంలో నిర్ణయించినట్లు సమావేశ ప్రతినిధి ఒకరు చెప్పారు.

1 లక్షా 20 వేల టన్నుల నన్యాస్ ప్రింటు దిగుమతి

1969 - 70 లో

న్యూఢిల్లీ, మే 10

1969-70 సంవత్సరానికి వార్తాపత్రికల వారు, మాసపత్రికలపై భారత ప్రభుత్వ న్యూస్‌ప్రింటు దిగుమతి విధానం మే 12 వ తేదీన ప్రకటించబడుతుందని తెలుస్తుంది.

దూసాలు తెలియచ్చు. అన్ని పనులు, ఉంత విదేశీ మారక ద్రవ్యం సమిత్తం లేకుండా ప్రభుత్వం యీ యేడు 1 లక్ష. 20 వేల టన్నుల న్యూస్ ప్రింటును దిగుమతి చేసుకుంటుందని తెలుస్తుంది.

రష్యా, తెనాడా, ఫ్రాంకీ నేవియా, పోలెండు, అమెరికా దేశాల నుండి న్యూస్ ప్రింటును భారతదేశం దిగుమతి చేసుకుంటుంది.

సత్యాగ్రహ ఉద్యమానికి శివసేన సన్నద్ధత

బొంబాయి, మే 10

మహారాష్ట్ర - సైమాన్ రాష్ట్రాల సరిహద్దు

విశాలాంధ్ర

1969 మే 13 మంగళవారం

పారిశుధ్య కార్మికులు

ప్రతి నగరంలోనూ పారిశుధ్య కార్మికుల దయనీయ పరిస్థితులు మనం చూస్తూనేఉంటాం. పౌరుల పారిశుధ్యాన్ని, ఆరోగ్యాన్ని కాపాడేవీరు, అత్యంత అనారోగ్యకరమైన, అపరిశుద్ధమైన పద్ధతులలో తమ విధులను నిర్వర్తించటం. ఇదంతా ఏదో అనివార్యమైన మామూలు విషయమైనట్లు ఇతరులు ఉపేక్షాభావం ప్రదర్శించటం జరుగుతున్నది. మన సమాజంలో, నాగరికత, మానవత్వమూ, మొద్దుబారి జడప్రాయమైపోతున్నవనడానికి ఇవి తార్కాణాలు.

ఈ విధంగా జీవించే పారిశుధ్య కార్మికులు 1961 జనాభా ననుసరించి దేశంలో 8 లక్షలున్నారు. ఇప్పటికీ 10 లక్షలై ఉండవచ్చు. వీరిలో 75 శాతం. మునిసిపాలిటీ ప్రాంతాలలో ఉన్నారు.

పౌరుల మాలిన్యమంతా తట్టలతో నెత్తిమీద పెట్టుకొని మోసుకువెళ్ళే ఈ సోదరులు నగర పారిశుధ్య రక్షణకై చేస్తున్న సేవ సామాన్యమైనదికాదు. ఇంతటి మానవ సేవచేస్తున్న వీరి పని పరిస్థితులను బాగుపరచేందుకు, కనీసం ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపటానికి వీలైన సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

కనుకనే, మాలిన్యాన్ని తట్టలతో నెత్తిపై మోసుకువెళ్ళే పద్ధతిని వెంటనే మాన్పించాలని జాతీయ లేబర్‌కమిషన్ ఉపసంఘం చేసిన సూచన పూర్తిగా సరైనది. డబ్బుకొరకు వెనకాడక, ఈ పద్ధతిని మాన్పించి, శాస్త్రీయమైన, ఆరోగ్యకరమైన పద్ధతులను ఈ రంగంలో ప్రవేశపెట్టటం అత్యవసరం.

ఈ కార్మికుల నివాసాలు తరచు అత్యంత అపరిశుభ్రమైన ప్రాంతాలలో ఉంటున్నాయి. జీతనాతాలు, తదితర విషయాల్లో వీరుఎంతో వెనుకబడి ఉంటున్నారు. వంశపారంపర్యా ఒకే వృత్తి చేయాలనే చట్టసంబంధమైన ఆంక్షలేకపోయినా, ఆచరణలో విద్యా, ఉద్యోగావకాశాలు లేనందున, తరతరాలుగా పారిశుధ్య కార్మికులుగానే వీరు మిగిలిపోవలసివస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వాలలో ఉండే నాలుగో తరగతి ఉద్యోగులకు సమానస్థాయిన హోదా వీరికి కల్పించాలని-జమేదార్లు, డ్రైవర్లు ఆఫీసు బాయిలు వంటి పదవులలో చేరే అవకాశం కల్పించాలనీ, యీ కమిటీ సిఫారసు చేసింది. అన్నిటికంటే ముఖ్యంగా,మునిసిపాలిటీలు పంచాయితీలు, తదితర స్థానిక సంస్థలు వీరి ఆరోగ్య రక్షణ కవసరమైన కనీసచర్యలను, తప్పనిసరిగా వెన్వెంటనే తీసుకొనేటట్లు చట్టంచేయాలని కూడా ఈ కమిటీ సూచించింది.

భానుప్రసాద్ పాండ్యా అధ్యక్షతన దేశమంతా తిరిగి, పారిశుధ్య కార్మికుల పని పరిస్థితులపై ఈ కమిటీ సమర్పించిన నివేదికను ప్రభుత్వం వెంటనే పరిశీలించవలసివుంది. తోటి కార్మిక సంఘాలు కూడా ఈ విషయమై ఆందోళనచేసి, ప్రజల ఆరోగ్య రక్షణకై, తమ ఆరోగ్యాలనేపణంగాపెట్టి పనిచేసే పారిశుధ్య కార్మికుల విషయమై శ్రద్ధ వహించాలి.

ఇది కేవలం హక్కుల సమస్య మాత్రమేకాదు. మానవతా సమస్య. సమాజంలో అతి ముఖ్యమైన వృత్తిచేస్తున్న ఒకవర్గం వారి విషయంలో తీసుకునే శ్రద్ధ, మొత్తం సమాజంయొక్క సభ్యతాస్థాయికి ఒక సూచన.

చీలిక సిద్ధాంతంవల్ల వచ్చిన నష్టం

శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ వివరణ

మార్కాపురం, మే 12

చీలిక సిద్ధాంతం చేపట్టిన మార్క్సిస్టులు అటుతర్వాత ఎన్ని చీలికలకు గురయ్యారో. ఇచ్చట పార్టీ సభ్యుల జనరల్ బాడీ సమావేశంలో శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ వివరించారు.

మార్కాపురం తాలూకా కమ్యూనిస్టు పార్టీ జనరల్‌బాడీ సమావేశం మార్కాపురం పార్టీ ఆఫీసులో జరిగింది.

రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ సమావేశమునకు హాజరయ్యారు. తొలుత శ్రీ యస్. సత్యనారాయణ రెడ్డి, భారత మాజీ రాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ మరణానికి, సంతాపం తెలియజేయడమైనది.

శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ అంతర్జాతీయ జాతీయ రాజకీయ పరిస్థితులమీద రిపోర్టు యిచ్చారు. తన రిపోర్టులో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో చైనా కమ్యూనిస్టుపార్టీ తెచ్చిన చీలికలను గురించి మావో అనుసరవర్గం అవలంబిస్తున్న మార్క్సిస్టు, లెనినిస్టు వ్యతిరేక విధానాన్ని గురించి వివరీకరించారు. దాని యొక్క దుష్ఫలితాలే యిండియాలో కమ్యూనిస్టు చీలికకు దారితీశాయని చెప్పారు.

భారత కమ్యూనిస్టు పార్టీలో వచ్చిన చీలికల గురించి వివరించారు. చీలికవాదులు అంతటితో ఆగక తిరిగి 3 ముక్కలుగా చీలిపోవాలని దీనంతటికి మొదట మార్క్సిస్టు, లెనినిస్టు వంతాలో అభిప్రాయ భేదాలు వరిష్కరించుకొనకుండా విన్న మార్గాన్ని అనుసరించడమే కారణమని చెప్పారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి మాట్లాడుతూ కాంగ్రెసు అభివృద్ధి నిరోధక వర్గాన్ని ఓడించుటకు జాతీయ ఐక్యతంటున్న ఒక్కటే పరిష్కారమార్గమని తరితరులు భావించేనందని ఇప్పటికీ మార్క్సిస్టులు గీసిని అవరించుకుతూనే ఇది సరైన మార్గమని ఒప్పుకొనకున్నారని చెప్పారు. సభ్యుల వేసిన ప్రశ్నలన్నింటికి సమాధానాలు యిచ్చిన తరువాత సమావేశం ముసింది.

ఖమ్మం జిల్లా అభివృద్ధి బోర్డు సమావేశం

కల్లూరు సమితి అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

ఖమ్మం, మే 1

కల్లూరు పంచాయతీ సమితి ప్రాంతంలో 500ఎకరాల్లో వివిధఅభివృద్ధి కార్యక్రమాలకు వేసేందుకై రైతులకు రు. 20 వేలు బి. యస్. యస్. లోనాలు పంచిపెట్టారని జిల్లా అభివృద్ధి బోర్డు పేర్కొన్నది.

ఖమ్మంజిల్లా అభివృద్ధిబోర్డు ఏప్రిల్ 28వ తేదీన సమావేశమై సమితిలో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించింది. జిల్లా కలెక్టరు శ్రీ ప్రేమరాజ్ మదూర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జె. కొండలరావు, పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వై. రంగారెడ్డి, పంచాయితీ సమితి సభ్యులు, జిల్లా అధికారులు అనధికారులు యీ సమావేశానికి హాజరయ్యారు.

జిల్లా పరిషత్‌స్థాయీ సంఘ సమావేశం

తెలంగాణా అభివృద్ధికింద 1969-70లో ఒక్కొక్కజిల్లాకు కేటాయించిన రు. 1కోటికి గాను పంచాయితీరాజ్ రోడ్లు తదితర కార్యక్రమాలకు రు. 29.25 లక్షలు, కోత్తరోడ్లకు రు 10 లక్షలు, పి డబ్ల్యు.డి. రోడ్లనిర్మాణానికి రు. 10.14 లక్షలు, సీటిసరఫరా పథకాలకు రు. 5 21 లక్షలు, పాఠశాలల భవనాల నిర్మాణానికి రు. 7.40 లక్షలు ఖర్చుచేయాలని ఖమ్మం జిల్లాపరిషత్ స్థాయీ సంఘం సిఫారసు చేసింది.

మిగతా రు. 40 లక్షలు గ్రామీణ విద్యుద్దీకరణకు కేటాయించింది. ఈ స్థాయీ సంఘ సమావేశానికి జిల్లాకలెక్టరు అధ్యక్షత వహించారు. జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ జె. కొండలరావు హాజరయ్యారు.

ఆంధ్ర తెలంగాణా విభేదాల బాధ్యత కాంగ్రెసుపార్టిదే

మార్కాపురం: మే 11

మార్కాపురంలో 4 వ తేదీ సాయంత్రం మీడే సందర్భంగా పూల సుబ్బయ్య అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

బహిరంగసభలో మేడే ప్రాధాన్యతను గురించి అధ్యక్షులు వివరించారు.

శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ బహిరంగసభలో ఉపన్యసిస్తూ మేడే ప్రాధాన్యతను వివరించారు. కార్మికులు తమ హక్కుల రక్షణ కొరకు వివిధ దేశాలలో వివిధకాలంలో ఏరీతిగా పోరాటాలు నడిపినది సవివరంగా వివరించారు.

ఆంధ్ర తెలంగాణా విభేదాలను సృష్టిస్తున్న వారి గుట్టును వివరించి మొత్తం కాంగ్రెసు యీ విభజన వాదులకు ఏ విధంగా తోడ్పడుచున్నది, దీనివలన కలుగునష్టమును వివరించి, తెలంగాణా రక్షణలు బట్టబయలుకాకుండా విశాలాంధ్రను కాపాడాలని ఒత్తిడి తేస్తూ, సభ ప్రారంభంలో డా॥ జాకిర్ హుస్సేన్, సత్యనారాయణ రెడ్డి లకు నివాళులర్పించి సంతాప తీర్మానాలు ఆమోదించారు.

ప్రతి కార్మికుని నుండి ఒక రూపాయి

సత్యనారాయణరెడ్డి స్మారక భవనానికి

శ్రీశైలం, మే 11

ప్రముఖ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ యస్. సత్యనారాయణ రెడ్డి స్మారక చిహ్నంగా హైద్రాబాద్‌లో నిర్మించబోయే భవన నిర్మాణానికి శ్రీశైలం ప్రాజెక్టులోని ప్రతి కార్మికుడు ఒక రూపాయి యిచ్చుటకు అంగీకరిస్తూ ప్రాజెక్టు ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గం తీర్మానించింది.

ప్రధానంగా లెనిన్ జీతం 500 రూబుళ్లు

లెనిన్ సోవియట్ ప్రధానిగా వున్నంత కాలం (1917-24) నెలకు 500 రూబుళ్లు మాత్రమే జీతం తీసుకొనేవారు. రాత్రిఅనక పగలనక, నిర్విరామంగా ఆయన పని చేస్తూండడం చూచి, మంత్రి మండలికి చెందిన ఎడ్మినిస్ట్రేటివ్ మేనేజరు 800 రూబుళ్ళకు జీతం పెంచాడు. ఇలా చేసినందుకు లెనిన్ ఆ ఉద్యోగిని తీవ్రంగా మందలించారు. ఈ చర్య "సమర్థింపదీలు లేనిది. చట్టవిరుద్ధమైనది" అని హెచ్చరించారు.

ప్రతిపక్షాల అనైక్యతే కాంగ్రెసు మనుగడకు కారణం

యస్.యస్.పి మహాసభలో శ్రీరాజ్‌నారాయణ్ ప్రసంగం

జబల్‌పూర్, మే 10

శ్రీ జగదీష్ జోషి యెడల కొందరు ప్రతినిధులు సరిగా వ్యవహరించనందుకు శ్రీ రాజ్‌నారాయణ్ (యు. పి.) తన విచారాన్ని వ్యక్తపరచారు. శ్రీ జగదీష్ పి ఎస్.పి. యస్. యస్. పిలా విలీనీకరణపై యస్. యం. జోషి సవరణను బలపరచారు. ప్రతిపక్షాల అనైక్యతవల్ల కాంగ్రెసు అధికారంలో యుంటూ వుంది. లేకుండే ఎప్పుడో కాంగ్రెసు పదవీభ్రష్టం పొందివుండేదని శ్రీ రాజ్‌నారాయణ్ తన పార్టీ రాజీను తీర్మానంపై మాట్లాడుతూ చెప్పారు.

జనసంఘ్, కమ్యూనిస్టుపార్టీల విధానాలను శ్రీ రాజ్‌నారాయణ్ దుయ్యబట్టారు.

రెండుసోషలిస్టుపార్టీల విలీనంవల్ల యస్. యస్. పి యొక్క స్వరూపమే మారిపోగలదని శ్రీ కపిలదేవ్ సింగ్ నేడు హెచ్చరించారు.

సంతంలో అట్టడుగున పడివున్న, అణగద్రొక్కబడుతున్న వర్గాల, మధ్య తరగతి వర్గాల కొరకు పని చేయవలసినదే యస్.యస్. పి బలపడదని శ్రీ కర్పూరీ ఠాకూర్ రెండు పార్టీల విలీనీకరణను సమర్థిస్తూ చెప్పారు.

శ్రీ జోషి సవరణను వ్యతిరేకిస్తూ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ మాట్లాడారు. రెండు సోషలిస్టుపార్టీల విలీనీకరణ వల్ల పార్టీ బలపడుతుందనే వాదన వట్టి భ్రమ యని ఆయన చెప్పారు.

కాంగ్రెసును అధికారంనుండి తొలగించుట, 'దేశాన్ని ఆర్థికంగా నాశనం గాకుండా చూడటం యీ రెండు ప్రధాన కర్తవ్యాలు మనముందున్నాయి. దేశ ఆర్థిక రంగాన్ని రక్షించుకోవడం ప్రథమ కర్తవ్యమని ఆయన చెప్పారు.

అరాంకారంగా హెలికాప్టర్ దించివేత

అదోనీ, మే 10

దొంగలు సుంతి దుర్గి వద్ద రందాబా ప్రయోగాలు చేసే కంపెనికి చెందిన హెలికాప్టరు నేడు ఆగడం అహమ్మదాబాదు విమానశ్రయం వద్ద ఇంజన్ లోపం కారణంగా అహిరంగ స్థలంలోనే దిగిపోవలసి వచ్చింది.

విమానంలోని పైలట్, మరో యిద్దరు ప్రయాణం లేకుండా తప్పించుకున్నారు. హెలికాప్టర్ మొక్కభాగం పూర్తిగా నాశనమై పోయింది.

కార్మిక సమస్యల పరిష్కారానికి తొలి ప్రయత్నం

పాక్ అధ్యక్షునిచే కార్మిక సదస్సు ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 10

పాకిస్తాన్ అధ్యక్షుడు కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి మొదటి ప్రయత్నం చేపట్టారు.

వచ్చే గురువారం నాడు కరాచీలో అఖిల పాకిస్తాన్ కార్మిక సదస్సును పాకిస్తాన్ అధినేత ఏర్పాటు చేస్తారు. ఈ సదస్సులో కార్మిక సమస్యలను చర్చిస్తారు.

ఎత్తివేతలేని యీ సదస్సులో వర్కిక్, ట్రయిలేటు రంగాలలోని కార్మికోద్యోగులు ప్రతినిధులు పాల్గొంటారు. సదస్సు మూడు రోజుల పాటు జరుగుతుంది.

ఉపాధ్యక్షుడు శ్రీ నూర్‌ఖాన్ కార్మిక నాయకులతో కూడా రోజూ యిటీవల చర్చించిన విషయ తెలిసి పాక్ అధ్యక్షుడు యీసదస్సును ఏర్పాటు చేశారు.

ఇటీవలి ప్రభుత్వ కార్మిక విధానానికి అనుగుణంగా సదస్సులో కార్మిక సమస్యలను చర్చిస్తారు.

స్థిరపరి సమావేశం ముగిసిన విషయ యీ సదస్సు 4 విభాగాలుగా విడిపోతుంది. యీ 4 భాగాలు కార్మిక చట్టాలు, వేతనాలు, కార్మికుల ఆరోగ్యం, భద్రత లాదాల పంపకం సమస్యల గురించి పరిశీలించి సదస్సుకు సిఫారసులు చేస్తాయి. వచ్చే శనివారం వాటిపై పరిశీలన జరుగుతుంది.

స్త్రీ - పురుష సంబంధాలపై లెనిన్

"తమ వ్యక్తిగత జల్సాలను రాజకీయాలతో ముడిపెట్టే స్త్రీలూ, ప్రతి అడదాని వెంట పరుగులెత్తుతూ యువతుల పొరబాట్లన్నిటిలో భాగస్తులయ్యే పురుషులూ పోరాటాల్లో గట్టిగా నిలబడతారని గాని, నమ్మదగిన వ్యక్తులని గాని నేను చెప్పలేను. విప్లవానికీ, దానికీ పొత్తులేదు."

— లెనిన్.

కందిమల్లయ్యపల్లె పోలీసు కాల్పులు

న్యాయవిచారణ జరిపించాలని కడపజిల్లా పరిషత్ తీర్మానం

కడప, మే 12

కందిమల్లయ్యపల్లెలో యిటీవల జరిగిన జాతర సందర్భంలో జంతుబలిని అరికట్టే ప్రయత్నంలో జన సముహంపైన అమానుషంగా జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన వారి కుంటుబాలకు ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, అక్రమంగా జరిగిన పోలీసు కాల్పులను ఖండిస్తూ న్యాయ విచారణగాని, అన్ని పక్షాల శాసనసభ్యుల కమిటీతో గాని విచారణ జరపాలని కడపజిల్లా పరిషత్తు అత్యవసర సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఈనెల 7 వ తేదీన జరిగిన పరిషత్తు సర్వసభ్య సమావేశానికి డాక్టర్ వి. యస్. రెడ్డి అధ్యక్షత వహించినారు. బద్వేలు శాసనసభ్యులు శ్రీ వీరారెడ్డి పోలీసు కాల్పులను ఖండిస్తూ తీర్మానం ప్రవేశపెడుతూ శ్రీ వి. వి. జనార్దనరెడ్డి (యం. ఎల్. ఎ) శ్రీ వి. వి. జయరామరాజు. (యమ్ ఎల్. సి). శ్రీ వి.రత్నసభాపతి (యు. ఎల్. ఎ.) తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రసంగించారు.

ఈ తీర్మానానికి ముందు జిల్లాలో కడపువనులపై జరిగిన కార్యక్రమంపై జిల్లా కలెక్టరుతో సమర్పించిన నివేదికపై చర్చించారు. కడపువనులకూడా ప్రజల విరాళం యివ్వాలని జిల్లాకలెక్టరు అంశ పిండడం ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకమని సభ్యులు నిశితంగా విమర్శించినారు. ఇందుపై జిల్లాపరిషత్తు చైర్మన్ మాట్లాడుతూ, సమితులకు కడపువనులకై రేటు యించిన డబ్బుమండి ప్రజావిరాళంతో విమిత్తంలేకుండా వనులు ప్రారంభింపవచ్చునని సమితుల అధ్యక్షులందరికీ ఉత్తరాలు వ్రాశానని, సమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానం ఆమోదించనేని ముందుకు వెళ్ళవచ్చునని సూచించారు.

ఆ సందర్భంలో జిల్లా పరిషత్తు చైర్మన్ మాట్లాడుతూ తాను సభ్యుడుగా వుండుచున్నజిల్లా డెవలప్‌మెంటు బోర్డులో కేవలం తర్పణ మాత్రమే జరుగుతాయని, సమితులమధ్యన యివ్వడం, రద్దుకావడం కలెక్టరే చేస్తున్నారని అన్నారు.

ఒక సమితిలోని ఒక పనిని మంజూరు చేయడం సాధ్యంకాదని తనతో చెప్పి అతర్వాత కొన్నిరోజులతో అదనపని మంజూరు చేయడం తనను అమిత ఆశ్చర్యాన్ని కలిగించినదని డాక్టర్ రెడ్డి చికాకు వ్యక్తం చేసినారు.

చైర్మన్ చెప్పిన వివరాలు విన్న తర్వాత సభ్యులు జిల్లా డెవలప్‌మెంటు బోర్డులో చైర్మన్ సభ్యుడుగా కొనసాగడం నిషేధయోగమని, బహిష్కరించాలని సూచించినారు. సభ్యుల అభిప్రాయాలను విన్న తరువాత తాను త్వరలో ఒక నిర్ణయాన్ని తప్పక తీసుకుంటానని చెప్పారు.

జిల్లా కలెక్టరు నివేదిక అవాస్తవంగా వుందని, తప్పుడారి పట్టించేదిగావుందని, క్షమాపణికుగురవుచున్న కడపజిల్లా పరిస్థితిని అనివేదిక యేమాత్రం ప్రతిబింబింపలేదని, నిర్దిష్టగడువైన జూన్30వ తేదీలోగా నిర్దిష్ట మొత్తాలను పిరిగా ఖర్చు పెట్టుటకు శ్రద్ధాసక్తులతో అయా అభివృద్ధి శాఖలు కృషి చేయాలని సభ్యులు చెప్పారు. ఇతర జిల్లాలలో కడుపువనుల నిమిత్తం లక్షలాదిపైకం ఖర్చుపెట్టు చుండగా, కడప జిల్లా వంటి మారుమూలకోరే అధికారులు రావడంలేదని సభ్యులందరూ యెంతో బాధను వ్యక్తంచేశారు.

న్యాయవిచారణకు బద్వేలు బహిరంగసభ డిమాండ్

కడపజిల్లా బద్వేలు పట్టణంలో మే 8 వ తేదీ రాత్రి 8 గంటలకు కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగినది. శ్రీ కల్లూరి తిరుపతిరెడ్డి అధ్యక్షత వహించినారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జి. అబ్దుల్ కాదర్ మాట్లాడుతూ తాలూకాలో ఏర్పడిన భయంకరమైన కడుపువనుగురించి వివరిస్తూ దాదాపు 10 వేల ఎకరాలకు పీరలందించే ఎగువ సగిలేరు కాలువ నిర్మించి 72 సంవత్సరాలు అయినా యింత వరకూ పరిపూర్ణ మరమ్మత్తులు జరగలేదన్నారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జె. వెంకట్రామిరెడ్డి తమ సుదీర్ఘ పోరాట న్యాయంలో గత యిరవై సంవత్సరాల కాంగ్రెసు పాలన అనంతరంకూడా ప్రజలు పడుచున్న బాధలను ఎత్తిచూపారు.

గత నెల 29 వ తేదీన కందిమల్లాయపల్లె పోలీసుమృతి జాతరసందర్భంగా పోలీసులు జరిపిన కాల్పులలో దాదాపు 15 మంది వరకూ చనిపోయి వుంటారని ప్రభుత్వం 10 మంది మాత్రం చనిపోయినట్లు తెలియ జేసిందన్నారు.

కడప కలెక్టరును, పోలీసు సూపరింటెండెంటును, యీ సమస్యతో సంబంధం వున్న పోలీసుల నందరినీ బదలీ చేయాలనీ, న్యాయాధికారితో బహిరంగ విచారణ జరిపించాలని డిమాండ్ చేశాడు.

వెంకట్రామిరెడ్డి తమ ఉపన్యాసానికి ముందు ప్రముఖ ట్రేడ్‌యూనియన్ నాయకులు, భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సభ్యులు అయిన శ్రీ సత్యనారాయణ రెడ్డి రోజే భారత రిపబ్లిక్ అధ్యక్షులు డా॥జాకిర్ హుసేన్ మంజూరు తమ సంతాపాన్ని తెలియజేస్తూ తోహాళ్లు అర్పించారు.

ప్రజలను భయభ్రాంతులు చేసేందుకు జరిపిన కాల్పులు

సత్తెనపల్లి దుర్ఘటనపై పట్టణ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం తీర్మానం

సత్తెనపల్లి, మే 1

సత్తెనపల్లిలో 5 వ తేదీ జరిగిన పోలీసు కాల్పులు ప్రజలను విపరీతమైన భయాభ్రాంతులు చెయ్యాలనే ఉద్దేశ్యంతో జరిపినట్లు బోధపడుతూందని ఖండిస్తూ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం తీర్మానించింది.

గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో మే 7 వ తారీఖున కమ్యూనిస్టు పార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం జరిగింది.

శ్రీ కాపల అంజనేయులు అధ్యక్షత వహించారు.

పోలీసు కాల్పులను ఖండిస్తూ చేసిన తీర్మానంలో యిలా వుంటుంది.

"...మొదలుడూ ఒక అభిప్రాయం కలిగివుండి ఎక్కడా పెద్దలతో జరిపినట్లు అర్థమవుతుంది కాల్పులు జరిపిన అనంతరం పోలీసులు పరిక్షణాపరిహారంగా ప్రజలపై లాఠీచార్జి జరిపారు అంతేకాక యిళ్లలోనికి వెళ్లబడుతున్నవారిని తరిమి తరిమి కొట్టారు."

కాల్పులలో మృతిచెందిన శ్రీ బడే మియాకుటుంబానికి సంతాపం తెలియజేస్తూ యీ సమావేశం తీర్మానం చేశారు.

తెలంగాణా ప్రజల కిచ్చిన హామీలను ఉల్లంఘించిన శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా చేయాలని తీర్మానం చేశారు.

పర్జీనియా పొగాకు వేలంకేంద్రం కాల్పులేవన్ ద్వారా సుదాటు ధరలు రాబట్టుటకు ప్రభుత్వం కృషి చేయాలని మరో తీర్మానం ఆమోదించారు

యిచ్చారని ఒక తీర్మానంలో కోయ.

తెలంగాణా ప్రజల కిచ్చిన హామీలను ఉల్లంఘించిన శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం రాజీనామా చేయాలని మరో తీర్మానం చేశారు.

పర్జీనియా పొగాకు వేలంకేంద్రం కాల్పులేవన్ ద్వారా సుదాటు ధరలు రాబట్టుటకు ప్రభుత్వం కృషి చేయాలని మరో తీర్మానం ఆమోదించారు

ఏలేరు కాలువపై 3 లక్షలతో వంతెన

నిర్మాణానికి పెద్దాపురం సమితి తీర్మానం

పెద్దాపురం, మే 12

పెద్దాపురం పంచాయితీ సమితి సాధారణ సమావేశం.సమితి అధ్యక్షులు శ్రీ వంతం రాజారావు అధ్యక్షతన మే 8 వ తేదీన జరిగింది.

పెద్దాపురం పంచాయితీ సమితి ఏలూరు గోదావరి సంవర్థన, ఏలేరు కాలువపై రు. 3,1000 ఖర్చుతో వంతెన కట్టటానికి ఆ వంతెన వల్ల ఉపయోగాలు గ్రామాలు నుండి రు. 20 000 విలువ పనులు చేయుటకున్నూ తీర్మానించారు.

ఆవశ్యకత

శ్రీ. శ. నాయుగోశతాబ్దం నివరిభాగంలో సైంట్ అగస్టీన్ యీ అభిప్రాయం ప్రకటించారు. ఆ రోజుల్లోనికి అవసరమూ.

అటువంటి తెగలతో ఆరోజుల్లో అంతూ పొంతూ లేకుండా యుద్ధాలు జరుగుతూ వుండేవి. ప్లేగు, మశూచి, కలరా మొదలైన అంటు రోగాలు మిలియన్ల మందిని పొట్టపెట్టుకొనేవి.

ప్రపంచ జనాభా 20 కోట్లున్న కాలంలో

రోమన్ సామ్రాజ్య కాలంనాడు మనిషి జీవితకాలం మొత్తం జనాభా 20 కోట్ల మంగా వుండేదు. ఆ సంఖ్య 50 కోట్లకు పెరగడానికి మరో 1500 సంవత్సరాలు పట్టింది.

జన్మ నిరోధమూ - స్త్రీ స్వాతంత్ర్యమూ

ఇటీవల జన్మ నిరోధం గురించి పెద్ద ఆర్భాటం మొదలయింది. ప్రపంచంలో చర్చకు లన్నింటా యదే విషయం.

ఆ విషయమై నాకూ ఆసక్తి వుంది. వయస్సు మళ్ళిపోతూంది. ఇందులో నా స్వార్థం ఏమీ లేదు. నేనూ చిన్నపిల్లల డాక్టరుని. చిన్న పిల్లల జబ్బులకే నా జీవితం అంతా వినియోగించాను.

పిల్లల యెడ ఆసక్తి అనేది వారు పుట్టిన పరిస్థితులకు సరాసరి సంబంధించిన విషయం. తల్లి దండ్రులు పిల్లలు కావాలనే అనుకొన్నారా, కావాలనుకున్న వేళకి సరిగ్గా వారు పుట్టేరా, ఆర్థికంగానూ, నైతికంగానూ, మనోధరంగానైనాగాని సిద్ధంగా వున్నప్పుడే పుట్టేరా - అనే దానితో సంబంధించి వుంటుంది యది.

తమ కుటుంబాన్ని పరిమితం చేసుకొనే హక్కూ, బాధ్యతా ప్రజలకు వున్న దనిపిల్లల డాక్టరుగానూ గట్టినమ్మకందింది.

శ్రీ పురుషుల సంప్రయోగం సంతానం కోసమేనని కొందరుండి నమ్ముతారు.

ఆవశ్యకత

శ్రీ. శ. నాలుగోశతాబ్దం నివరిభాగంలో సైంట్ అగస్టీన్ యీ అభిప్రాయం ప్రకటించారు. ఆ రోజుల్లోనికి అవసరమూ.

అటువంటి తెగలతో ఆరోజుల్లో అంతూ పొంతూ లేకుండా యుద్ధాలు జరుగుతూ వుండేవి. ప్లేగు, మశూచి, కలరా మొదలైన అంటు రోగాలు మిలియన్ల మందిని పొట్టపెట్టుకొనేవి.

ప్రపంచ జనాభా 20 కోట్లున్న కాలంలో

రోమన్ సామ్రాజ్య కాలంనాడు మనిషి జీవితకాలం మొత్తం జనాభా 20 కోట్ల మంగా వుండేదు. ఆ సంఖ్య 50 కోట్లకు పెరగడానికి మరో 1500 సంవత్సరాలు పట్టింది.

అంటే అధిక సంఖ్యలో జననాలుంటేనే మానవజాతికి మనుగడ. ఆ పదిహేను వందల ఏళ్ళకాలంలోనూ ఏనాడూ జననాల సంఖ్య మరణాల సంఖ్యను మించి ఎంతోవుండలేదు.

కాలం గడిచినకొద్దీ ప్రపంచం మారింది. దానితో జీవిస్తున్న ప్రజలూ మారారు.

అటువంటి తెగలతోటి యుద్ధాలు గత చరిత్రలయాయి. అంటురోగాలు సర్వసాధారణంగా జయించబడ్డాయి.

జీవనస్థాయి పెరిగింది, 1800 నాటికి ప్రపంచ జనాభా నూరుకోట్లకు పెరిగింది. ఇప్పుడది మూడు వందల కోట్లు.

ఈ శతాబ్దం మధ్యనుంచి జనాభా చాలా వేగంగా పెరుగుతూంది. శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలూ కూడా అధిక జనాభా ప్రమాదాన్ని గురించి చెప్తున్నారు.

ఈ సమస్య వర్తమాన దేశాలలో మరీ తీవ్రంగా వుంది. అక్కడ జనాభా పెరుగుదలతో సమంగా జీవితస్థాయి పెరగడంలేదు.

1951 - 1961 మధ్య పదేళ్ళలోనూ భారతదేశంజనాభా 78 మిలియన్లు హెచ్చింది. నైజీరియాలో రెట్టింపు పైగా 24 మిలియన్ల నుంచి 55 మిలియన్లకు పెరిగింది.

ఈ దేశాలు దాని వాటిలో జన్మనిరోధం కుటుంబ సంక్షేమాల సమస్య మాత్రమే కాదు. అనేక ఆర్థిక సమస్య అయి వున్నది.

1930 లో 11 వ పయస్ పోప్ జన్మ నిరోధానికై సాధనాలు వాడడం భగవన్నియమానికి విరుద్ధమని ప్రకటించినా, గర్భధారణ జరగకుండా కాలనియమాన్ని పత్తులు పాటించవచ్చునన్నారు.

50 వ దశాబ్దం చివరి భాగంలో పింకస్ రాక్‌లు సాగించిన కృషి ఫలితంగా గర్భనిరోధ "మాత్ర" కనుగొనబడింది. అదే కాలంలో అతి చౌక, సులభమూ అయిన "లూప్" కనుగొనబడింది.

ఇవి రెండూ ఇంచుమించు నూటికి నూరుపాళ్లూ విజయం పొందాయి. 1955 లో రోగి ప్రాణరక్షణను పోరాడడానికి హక్కు వున్నదని, ఒప్పుకొన్నాక జీవాన్ని ప్రసేపెట్టకుండా నిరిపేహక్కును ఎందుకు అంగీకరించరాదు?

వర్షాల్లో దిగడం నాకిష్టంలేదు తమకు ఎప్పుడు సంతోషం కలగాలో, ఎంతమంది సంతానం కలగాలో, అనలు సంతానం కావాలో అక్కర్లేదో నిర్ణయించుకునేహక్కు దంపతులకు లేదనడం ప్రజల వ్యక్తిగత జీవితాలలో జోక్యం పెట్టడోవడమే. అది స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామ్యానికి భంగకరం.

ప్రపంచమంతటా యీవేళ మిలియన్ల మంది ప్రజ జన్మనిరోధసాధనాలను వుపయోగిస్తున్నారు.

ఆశ్చర్యం ఏం వుంది? చౌకగా, హానికరం కాకుండా వుపయోగపడే జన్మ నిరోధ సాధనాలను సర్వసామాన్యంగా సాధనాలు అందుకునడమూ, అమానుషమూ నని నా అభిప్రాయం.

తను భార్య భవిష్యత్తును నిరయంగా మగవాడు తానే నిర్ణయంచేసే హక్కును అమలు జన్మ నిరోధ సాధనాలు దక్కు పడుతున్నారు.

శ్రీ స్వాతంత్ర్యంలో ఇహలోక ప్రమాణమైన అవసరం మనుచాలాసంతోషంకలిగిస్తూంది.

గర్భధారణ భయంతో అనిశ్చిత మైనగర్భనే వాదనను అర్థంలేదు. దానికి సమాధానం అవసరం. నీతి-అవినీతులు సామాజిక, ఆర్థిక, చారిత్రక పరిస్థితులపై ఆధారపడి వుంటాయి.

నీతి అనేది భయంవలన, భయంతో ఏర్పడదు. మన పొరుగువాని సొత్తు - మన బిడ్డలు, స్నేహితులు మన క్రింద పనిచేసేవారు. భార్య పిల్లలందరితో తనతో సమంగా ప్రేమ, గౌరవం, మర్యాదతో వ్యవహరించడంలో వుంది నీతి అనేది.

— జార్జి స్పెరాన్

తూర్పు యూరప్‌తో లక్ష్యాన్ని మించి వాణిజ్యాభివృద్ధి

న్యూఢిల్లీ, మే 11

గత సంవత్సరం తూర్పు యూరప్‌తో భారతీయ వాణిజ్యం రు. 497 కోట్లకు చేరుకుంది. తూర్పుయూరప్‌తో భారత దేశం వ్యాపారం యితీవల గణనీయంగా పెరిగింది.

65 లో అరిగినదు. 477 కోట్ల వ్యాపారాన్ని యిది అధిగమించడమే గాకుండా 68 లో చేసుకున్న అందవాలను కూడా అధిగమించింది.

గత నాలుగు సంవత్సరాలు కాలంలో తూర్పు యూరప్‌నుండి భారతదేశానికి దిగుమతులున్నా ఎగుమతులే ఎక్కువగా వుండటం ఒక విశేషం. 65 లో ఎగుమతులు మొత్తం సు 225 కోట్లుగా దిగుమతులు 242 కోట్లు.

అన్ని జాతులకు వర్తించే వివాహ వయోపరిమితి బిల్లు

న్యూఢిల్లీ, మే 12

వివాహ వయోపరిమితి పెంచుతూ శాసనం చేయాలన్న ప్రతిపాదన అన్ని జాతులవారికి వర్తిస్తుందని ఆరోగ్య శాఖ సహాయమంత్రి శ్రీ చంద్రశేఖర్ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

ఈ విషయం ఇంకా పరిశీలనలో వుందని బిల్లు తుదరూపం ఇప్పుడు చెప్పడం కష్టం అని అన్నారు.

వివాహ వయోపరిమితి పెంచాలన్న విషయంలో ఏకాభిప్రాయం వున్న రాష్ట్రాలలో మధ్యప్రదేశ్, కేరళ, మహారాష్ట్ర, మైసూర్, పంజాబు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఇవిగాక కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్, నికోబార్, దక్షదీవు, లక్షద్వీపు, మొదలైన దీవులలో కూడా దీనిపై ఏకాభిప్రాయం వుందన్నారు.

రాష్ట్రపతి ఎన్నికపై కాంగ్రెసుపార్టీ చర్చలు

మే 19 లోపే సంభవం

న్యూఢిల్లీ, మే 10

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప మే 19 న విదేశాలకు వెళ్ళకముందే కొత్త రాష్ట్రపతి ఎన్నిక గురించి కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ప్రాథమికంగా చర్చిస్తుంది.

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీజూన్ 21నుండి 24 వరకు హిమాచల్‌ప్రదేశ్‌లో సమావేశమై నవుడు పార్లమెంటరీ బోర్డు ప్రాథమిక సమావేశం ఏర్పాటు చేస్తారు.

రాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా ఎవరుంటారని అడిగగా శ్రీ నిజలింగప్ప తనకానేమీ నిర్ణయించలేదని తన సహచరులతో ఆ విషయాన్ని చర్చించలేదని అన్నారు.

ఆ పదవికి తాను పోటీ చేయబోవడం లేదని చెప్పారు. ఆ పదవికి పోటీ చేయమని తన్ను ఎవరూ బలవంత పెట్టకుండా లేదని. తాను అంత చిత్తచాపలుడని అనిపించుకున్నారు.

1972 కి తనకు 70 ఏండ్లు నిండుతాయి. గనుక ఆ తర్వాత తాను రాజకీయాల నుండి పోదలచలేదని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

కోస్టారికాలో కొత్త రాయబారి

న్యూఢిల్లీ, మే 10

న్యూయార్క్‌లో భారత కాన్సుల్ జనరల్‌గానున్న శ్రీ వి. కె. అహూజాను కోస్టారికా రాయబారిగా నియమించారు. శ్రీ అహూజా న్యూయార్క్‌లోనే వుంటారు. దాని వి. కె. వెంకట్రీ స్థానంలో శ్రీ అహూజా నియమింపబడ్డారు. ఈ నియామకం అధికార పూర్వకంగా యిక్కడ ప్రకటించబడింది.

పెరంబూరు రైలు పెట్టెల కర్మాగారంలో అగ్నిప్రమాదం

మద్రాసు, మే 10

ఉత్తర మద్రాసులోని పెరంబూరులో నున్న రైల్వే పెట్టెలను మరమ్మత్తుచేసే కర్మాగారంలో నేటి మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించింది.

3 స్థానిక అగ్నిమాపకదళాలు ప్రమాద స్థలానికి హుటాహుటిని వెళ్ళి సుందర నార్చేశాయి.

అగ్ని ప్రమాదంవల్ల సు. 40 లేదా నష్టం సంభవించినట్లు అంచనా వేయబడింది.

కాశ్మీర్ ప్రాంతంలో భయోత్పాతం

భూమి కూరుకుపోతున్నందువల్ల

శ్రీనగర్, మే 10

ఇక్కడికి 12 మైళ్ళ దూరంలో దాదాపు జాహూనేవి పీఠభూమి లోపికి కూరుకుపోతున్నందువల్ల గ్రామస్థులలో భయోత్పాతాలు వ్యాపించి 10 రోజుల నుండి నిద్రలుకూడా మానివేశారు.

ఈ విధ పరిస్థితిని పూగర్భ శాస్త్రజ్ఞులు పరిశోధిస్తున్నారు.

అన్నల కొండి పట్టి, బురద కొట్టుకుపోతున్నందువల్ల చిత్తడి నేలపైని గృహాలు, పండ్లు, కాయలుకాచే చెట్లు భూమిలో కూరుకు పోయాయి.

పీఠభూమి అంచున గల మరో రెండు గ్రామాలు యీ విధంగా కూరుకు పోతున్నాయి.

ఏటిబి పిలేలని ఆ ప్రాంతమంతా పర్యటించారు. కొన్నిచోట్ల 10 అడుగులు, కొన్నిచోట్ల 40 అడుగులు భూమి కూరుకు పోయింది. పెద్దవర్షంవల్ల ప్రజలు భయవిహ్వలురై 10 రోజులనుండి నిద్రహారాలు మానుకొని తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని జీవిస్తున్నారు.

భారత బర్మా సర్వే అధికారుల సమావేశం ముగింపు

షిల్లాంగ్, మే 10

వారం రోజులుగా యిక్కడ జరుగుతున్న భారత - బర్మా సర్వే అధికారుల సమావేశం నేడు ముగిసింది.

భారత సర్వేయరు జనరల్‌తో సంయుక్త సర్వే పార్టీలకు చెందిన అధికారులు తిరిగి తర్చలు జరపడానికి రేపు న్యూఢిల్లీ వెళతారు. భారత - బర్మాల మధ్య సరిహద్దులను నిర్ణయించేందుకు యీ చర్చలు జరుగుతున్నాయి.

ఢిల్లీలో జరిగే చర్చలు. భారత - బర్మా సంయుక్త సరిహద్దు కమిషన్ సమావేశం యీ నెలాఖరులో జరిపేందుకు పూర్వరంగాన్ని తయారు చేస్తాయని అధికార వర్గాలు తెలియజేస్తున్నాయి.

స్పెషల్ స్కూళ్ళ టీచర్లచే సంతో రిట్

హైకోర్టుచే స్టే మంజూరు

విజయవాడ, మే 8

60 ఏండ్లు నిండేవరకు తమను సర్వీసులో వుండనివ్వాలని పశ్చిమ గోదావరి జిల్లాకు స్పెషల్‌స్కూళ్ళ ఉపాధ్యాయులు హైకోర్టులో వేసిన రిట్‌ను కోర్టు దాఖలు చేసుకున్నది.

ఉపాధ్యాయులను రెట్రెంచ్ చేయకుండా కోర్టు స్టే యిచ్చింది.

స్పెషల్ స్కూళ్ళను పూర్వం ప్రభుత్వం యాజమాన్యంలో పుంటూ వాటిలో పని చేసిన టీచర్లను 60 సంవత్సరాలవరకు పని చేసే హక్కుండేది. అలాగే స్థానిక సంస్థలకు అప్పజెప్పడంతో ఆ హక్కు వారికి లేకుండాయింది. ఇటీవల ప్రభుత్వం పదవీవిరమణ వయస్సు 55 కు తగ్గించడం ఉపాధ్యాయులు కోర్టును పిల్లలు పాఠశాలలకు తెలిసినదే.

అయితే 1967 నవంబరు 30 తరవాత 55 నిండినవారికి 60 కి పెంచే వీలులేదని కోర్టు తీర్పునివ్వడం జరిగింది. కోర్టు స్టేవల్లగానీ మరెలా వల్లగానీ అకస్మాత్తుగా 55 సంవత్సరములు నిండినవారు విద్యాసంవత్సరంచివర వరకు (31.5.69) ఉద్యోగాల్లో ఉండవచ్చు.

స్పెషల్‌స్కూలు టీచర్లు కావలి పంచాయితీ సమితికి చెందినవారు. మొదటి దపాగా తమకు 60 సంవత్సరాలు విరమణ వయస్సు నిర్ణయించాలని ఎప్రిలు నెలలో రిట్ వేయడం వారికి హైకోర్టుస్టే మంజూరు చేయడంతోగిన విషయం యిదివరకే తెలియజేయబడింది.

మరల పశ్చిమ గోదావరిజిల్లా స్పెషల్ స్కూళ్ళ ఉపాధ్యాయులు 29 మంది యీ నెల 6 తేదీ హైకోర్టులో రిట్ దాఖలుచేయగా స్టే మంజూరు చేశారు.

శ్రీ బి. వి. సుబ్బయ్య ప్రకటన

మరొక జిల్లా స్పెషల్ స్కూళ్ళ ఉపాధ్యాయులు మే 15 వ తేదీ రిట్ దాఖలు చేస్తున్నారు. విద్యా సంవత్సరం జూన్ నెలలో పాఠశాలలు తెరచిన తేదీనుండి మరు సంవత్సరం మే నెల 31 వరకు అనిశ్చితమైన ఉత్తర్వులు యిస్తూ కొన్ని స్థానిక సంస్థలు చేసినకి బదిలీచేసారేగాని ఉపాధ్యాయులను రిటైరుచేసి తీసివేస్తున్నారు. ఇది అక్రమం. 1967 నవంబరు 30 తరవాత 55 సంవత్సరాలు నిండి, ఈ విద్యా సంవత్సరం అయినదాకా ఉద్యోగాల్లో ఉండే ఉపాధ్యాయులు రిట్ దాఖలుచేస్తే మంజూరు కావలదు. ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరుచున్నాను. అట్టివారు (ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ పెరేషను (రిజిస్టర్డు) కేష్ఠాద్రిగారి పీఠి, గవర్నరుపేట విజయవాడ - 2) కు తమ వివరాలను తెలియజేయవలసిందిగా శ్రీ సుబ్బయ్యగారు కోరుచున్నారు. వేసవిలో హైకోర్టు మంగళవారం మాత్రమే పనిచేస్తుంది. కాబట్టి 13, 20, 27 తేదీలల్లో మాత్రమే రిట్ దాఖలుఅయ్యే వీలున్నది. ఉపాధ్యాయులు ఈ విషయం గమనించవలెనని కూడా తెలియజేస్తున్నారు.

నిరశనవ్రతం కొనసాగింపు

పాట్నా, మే 10

బీహార్ ముఖ్యమంత్రి నివాస గృహం యెదుట, రాష్ట్ర ఎకార్డినేట్ ఎడ్యుకేషన్ సర్వీసు ఆఫీసర్సు అసోసియేషన్ (ఇన్ సెర్వర్డ్ లాబ్) కొనసాగిస్తున్న దీక్షవారి నిరశనవ్రతం నేటికి 22 రోజులు పూర్తియి, 23 వ రోజు ప్రవేశించింది.

వినియోగంలో లేని భూముల స్వాధీనానికి ఆర్డినెన్సు

బెంగాల్ ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, మే 10

పశ్చిమ బెంగాల్‌లో వినియోగంలో లేని అన్ని వ్యవసాయ భూములను వంటలు పండించేందుకు వీలుగా ఆ భూములను ప్రభుత్వం స్వాధీనంచేసుకునేందుకు అధికారం యిచ్చే ఆర్డినెన్సు ప్రకటించాలని పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం నేడు యిక్కడ నిర్ణయించింది.

సాంవత్సరిక ప్రాతిపదికపైన ఆ భూములో పండలు పండించేందుకు యితరులకు లైసెన్సులు జారీ చేసేందుకు యీ ఆర్డినెన్సుద్వారా రాష్ట్రప్రభుత్వానికి అధికారం లభిస్తుందని రాష్ట్రప్రభుత్వ అధికార ప్రతినిధి తెలియజేశారు. భూములో పండిన పంటలో లైసెన్సుదారుకు 65 శాతం, భూమి స్వంతదారుకు 25 శాతం, ప్రభుత్వానికి 10 శాతం యివ్వబడుతుంది.

అటువంటి భూములను మూడు సంవత్సరాలకు మించకుండా స్వాధీనం చేసుకోరాదు జరుగుతుందని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

12 మంది కార్మికుల అరెస్టు

తాడేపల్లి ప్యారీ కంపెనీలో

మంగళగిరి, మే 10

తాడేపల్లిలోని ఇ. ఐ. డి. ప్యారీ కంపెనీ కార్మికులు వేతనాలు పెంచాలని ఆందోళన జరపవలసిందిగా కోరినందున కార్మికులు తమను నిర్బంధించుతున్నారని మేనేజ్‌మెంటు పోలీసులను పిలిపించి 12 మంది కార్మికులను అరెస్టు చేయించింది.

కంపెనీలోని అన్ని సెక్షనులకు వేతనాలు పెంచాలని. వారు మిక్సింగ్ సెక్షనుకు మాత్రం యిరవై రోజులు గడిచినా పెంచలేదు. అందువల్ల కార్మికులు మిక్సింగ్ సెక్షనుకుకూడా ప్రతిపాదనలు పంపాలని మేనేజ్‌మెంటును కోరారు. ఇదే మేనేజ్‌మెంటుకు సంబంధించిన రాజీపేట ఎస్టేటు ఫ్యాక్టరీలు యిప్పటికే వేతనాలు పెంచడానికి అంగీకరించినవి. ఈ ఫ్యాక్టరీలో అందుకు ప్రయత్నంకూడా జరగలేదని కార్మికులు ఆందోళన జరపగా మేనేజ్‌మెంటు వారిని అరెస్టు చేయించింది. (వి. వి)

అక్టోబరులో అఖిల భారత ఆదివాసుల సభ

పశ్చిమ బెంగాల్‌లో

జలపాయ్‌గూరి, మే 10

అఖిలభారత ఆదివాసుల మహాసభ పశ్చిమ బెంగాల్‌లోని తార్‌గ్రామ వద్ద అక్టోబరు 2న జరుగుతుంది. సంయుక్త సోషలిస్టు పార్టీ మహాసభకు హాజరైన గిరిజన ప్రతినిధులు ప్రత్యేక సమావేశాలలో యీ నిర్ణయం గైకొనబడింది.

సమావేశానికి మహాబాలేశ్వర్ దయాళ్ అధ్యక్షత వహించారు.

"త్రిశంకుస్వర్గం" పరితయారుకానున్న జూనియర్ కాలేజీలు

కొత్త ఇంటర్‌మీడియెట్ కోర్సు గురించి విజయవాడ గోష్ఠిలో పలువురి అభిప్రాయాలు

విజయవాడ, మే 10

వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెడుతున్న కొత్త ఇంటర్‌మీడియట్ కోర్సు, జూనియర్ కాలేజీలపద్ధతి విద్యా ప్రమాణాలను పెంచడానికి ఎంతమాత్రం తోడుపడవనీ, ఈ జూనియర్ కాలేజీలు అటు కాలేజీ బోధనా పద్ధతులు అందుకోలేక, ఇటు హైస్కూలు బోధనా పద్ధతులు వదలలేక త్రిశంకుస్వర్గంగా పరిణమించే ప్రమాదం ఉన్నదని నిన్న సాయంత్రం యిక్కడ జరిగిన గోష్ఠిలో పలువురు వక్తలు విమర్శించారు

మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటి ఆధ్వర్యాన విశాలాంధ్ర ప్రచురణాలయంలో జరిగిన ఈ గోష్ఠికి విజయవిహారపేట కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు.

అధ్యాపకుల తరఫున ప్రసంగంలో ఇతర దేశాల స్థాయికి మన విద్యా బోధనను, సిలబస్‌లను అభివృద్ధి చేయవలసిందేనని అయితే మన పరిస్థితులకు సంబంధం లేకుండా గుడ్డిగా అనుకరించడంవలన లాభంకంటే నష్టమే ఎక్కువని అన్నారు. శాస్త్రీయ విద్యార్థిని ఎక్కువగా విద్యార్థులకు బోధించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన న్యూ ఇంటెగ్రేటెడ్ సిలబస్; పి.యు.సి.; మూడేళ్ల డిగ్రీకోర్సులు తమ లక్ష్యాలను ఎంతవరకు సాధించాయో తేల్చుకోకుండానే ఈ కొత్త ఇంటర్‌మీడియట్‌ను ప్రవేశపెడుతున్నారనీ, జనరల్ ఎడ్యుకేషన్ స్కీమును సవరించి పోయిందనీ, యింకు మించుతమరికా పాఠ్యపుస్తకాలను ప్రాతిపదికగా తీసుకున్న ఈ కొత్త ఇంటర్‌మీడియట్ కోర్సు "బారిస్టర్ పార్వతీశం హేట్" వలె తయారుకాగల సూచనలున్నాయని అన్నారు. జూనియర్ కాలేజీలనే పద్ధతి విద్యారంగంలో మరొక మెట్టు కాబోతున్నదనీ యిందువలన ప్రయోజనం సంధేహాస్పదమని అన్నారు.

అయితే తెలుగులోనే ఈ తరగతులకు విద్యాబోధన ప్రవేశపెట్టడం హర్షింపదగిన విషయమనీ అన్నారు.

కొత్తసిలబస్ దూరా దింపడం పాఠ్యపుస్తకాలను తయారు చేయించడం వివిధ కమిటీలద్వారా కాక ఒక కమిటీ ద్వారా చేయించినే ఎక్కువ సమన్వయం ఉండే దని అన్నారు.

ప్రవేశ టీచర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి మాట్లాడుతూ ఇంత వరకు ఈ కొత్త ఇంటర్ మీడియట్ సిలబస్‌ను ప్రకటించకపోవడం ఆశ్చర్యకరమనీ, ఈ సిలబస్‌ను బైలపడితే చెప్పేబుద్ధం రచనలో ఇతరులుకూడా పోటీకి విస్తారనే ఉద్దేశం కనబడుతుందనీ, ఇది ఒక "వ్యాపార రహస్యం"గా ఉండడం శోచనీయమనీ అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత వరకు వచ్చిన వివిధ విద్యాకమిటీలనిపాఠ్యపుస్తకాలు వర్ణిత వివరించుతూ ఆర్థిక, సాంస్కృతిక పునరుజ్జీవనకు విద్య ఒక ఉపకరణగావాలన్న దృక్పథం లోపించడంవలనే ఈపరిస్థితి నెదుర్కోవడానికి కారణమన్నారు.

జూనియర్ కాలేజీలలో ఒక్కొక్క తరగతిలో 100 మంది విద్యార్థులు ఉంటారనీ, 10వ తరగతి పదిని వచ్చిన 15 సంవత్సరాల వయస్సుగల బాలబాలికలకు కాలేజీలలోనూ ఉపన్యాసాలు తెలిపే వారు అర్హులే కాకపోవచ్చునేనీ, ఇవి కాలేజీలు గనుక యిటు హైస్కూలులో బోధన పద్ధతులు అవలంబించడం జరుగదనీ ఇందువలన జూనియర్ కాలేజీలలో విద్యాబోధన పద్ధతులు ఒక సమస్యగాగలదనీ అన్నారు.

ఈ జూనియర్ కాలేజీలలో వయమించ బడే అధ్యాపకులకు యు. జి. సి. స్కేళ్ళు యివ్వకుండా తప్పించుకోవడానికి గాను ఈ కాలేజీలను యు.జి.సి.కిపట్టేసంబంధంలేదంటా చేస్తున్నారనీ ఈ కొత్త ఇంటర్ మీడియట్ కోర్సును ప్రత్యేకకోర్సు ఏర్పాటు చేస్తున్నారనీ అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు, పట్టు గ్రామాయేట్లను ఆకర్షించాలంటే వారికి యు. జి. సి. స్కేళ్ళను మించి యివ్వాలన్నారు. జూనియర్ కాలేజీల గురించి ఒక స్వేచ్ఛవ్యక్తం ప్రకటించక పోవడం శోచనీయమన్నారు.

విజయా ట్యుటోరియల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎల్. ఎ. నరసింహారావు మాట్లాడుతూ హయ్యర్ సెకండరీ విద్యా విధానం విఫలమవడానికి కారణం శాస్త్రీయ పద్ధతులను హ్యూమానిటీసుకలగాలుపులగం చేయడమేకారణమనీ ఈకొత్త ఇంటర్ మీడియట్ కోర్సులో కూడా అట్టిలక్షణాలే కనబడుతున్నాయన్నారు. ఈ కొత్తకోర్సును జూనియర్ కాలేజీలకు అనుబంధించాలా, హైస్కూళ్ళకు అనుబంధించాలా అన్న విషయం ఆలోచించవలసి అవసరాన్నిబట్టి తేల్చాలన్నారు.

అసోసియేటెడ్ టెక్సటర్ శ్రీవరదరాజన్ మాట్లాడుతూ జూనియర్ కాలేజీలను త్రిశంకు స్వర్గంలోపోల్చారు. శాస్త్రీయపద్ధతిని సాంకేతికపద్ధతిని పెంచడం సరికాదని అన్నారు. పదవ తరగతి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించడం ఎలా అని ఆలోచించాలనీ, పదవ తరగతి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించగలిగితే జీవితేతర రీతి. సైన్సు పరికరాలు సమకూర్చడంగా పిలబస్‌ను పెంచడం వలన ప్రయోజనం లేదనీ, విద్యార్థుల పెంచడాను గోరువంచలే వివిధ విషయాలలో పిలబస్‌లు కాక, వారి అవసరాలను యోచనతో తీర్చి పెంపొందించాలనీ అన్నారు. జూనియర్ కాలేజీలవలన విద్యా స్థాయి పెరుగుతుందనే ఆశలేకున్నారు.

శ్రీకంఠంపాటిసత్యనారాయణమాట్లాడుతూ వివిధపాఠ్యాంశాలను అవసరానికి కరణచేయకుండా రెండు సంవత్సరాల నాటి అంగాలనే ఇంకా బోధించుతున్నారనీ. ఏట్టు జరిగితే ఆర్థిక విధానమే తప్ప సోషలిస్టు ఆర్థిక విధానం గురించి బోధించడం లేదని అన్నారు. కొత్త ఇంటర్ మీడియట్ పాఠ్యపుస్తకాలను గ్రాంథిక భాషలోకాక గురజాడ అప్పారావు గారు పేర్కొన్న వ్యవహారిక భాషలో రచించాలని అన్నారు. పాఠ్య పుస్తకాలు వచ్చే వ్యవహారిక భాషలో లేకపోతే విద్యార్థులు ఆందోళన తప్పదన్నారు.

విశాలాంధ్ర సంపాదకులు శ్రీ పి. బలరామమూర్తి మాట్లాడుతూ జూనియర్ కాలేజీలలో 15 సంవత్సరాల బాలబాలికలకు తక్కువ కొత్త రోడ్డును ఏర్పరచినట్లే అవుతుందనీ పెద్ద సమస్య అన్నారు. కేవలం జ్ఞానాత్మకంగా పనిచేయించాలన్నారు. తెలుగు పాఠ్యపుస్తకాలు పనికి రాకుండా పెంపొందించాలన్నారు.

పశ్చిమబెంగాలేతర రాష్ట్రాలలో ఇంటర్ మీడియట్ కోర్సులు ఎప్పుడో ఏర్పాటు చేసుకున్నారనీ అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు, పట్టు గ్రామాయేట్లను ఆకర్షించాలంటే వారికి యు. జి. సి. స్కేళ్ళను మించి యివ్వాలన్నారు. జూనియర్ కాలేజీల గురించి ఒక స్వేచ్ఛవ్యక్తం ప్రకటించక పోవడం శోచనీయమన్నారు.

విజయా ట్యుటోరియల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎల్. ఎ. నరసింహారావు మాట్లాడుతూ హయ్యర్ సెకండరీ విద్యా విధానం విఫలమవడానికి కారణం శాస్త్రీయ పద్ధతులను హ్యూమానిటీసుకలగాలుపులగం చేయడమేకారణమనీ ఈకొత్త ఇంటర్ మీడియట్ కోర్సులో కూడా అట్టిలక్షణాలే కనబడుతున్నాయన్నారు. ఈ కొత్తకోర్సును కాలేజీలకు అనుబంధించాలా, హైస్కూళ్ళకు అనుబంధించాలా అన్న విషయం ఆలోచించవలసి అవసరాన్నిబట్టి తేల్చాలన్నారు.

అసోసియేటెడ్ టెక్సటర్ శ్రీవరదరాజన్ మాట్లాడుతూ జూనియర్ కాలేజీలను త్రిశంకు స్వర్గంతోపోల్చారు. శాస్త్రీయపద్ధతిని సాంకేతికపద్ధతిని పెంచడం సరికాదని అన్నారు.

ప్రపంచ అంధుల సంక్షేమ సమితి సమావేశం

న్యూఢిల్లీ, మే 11

అంధుల సంక్షేమంపై చర్చించేందుకు జరిగే ప్రపంచ సమితి 6వ సాధారణ సమావేశంలో 52 దేశాల ప్రతినిధులు పాల్గొంటారు. ఈ సమావేశం అక్టోబరు 6 నుండి 18 వరకు జరుగుతుంది.

ఈ సదస్సు గ్రుడ్డితనాన్ని నివారించడానికి వారి సమస్యలను చర్చించడానికి ఉపయోగపడుతుంది.

ఈ సమావేశంలో పాల్గొనే వారంతా అందులే. అధ్యక్షులు కూడా అందులే. అందుల పునర్నిర్మాణానికి అవసరమయ్యే చర్యలను తీసుకునే ప్రయత్నాలు గుర్తుగా.

భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ దినస్సులో పాల్గొనడానికి పాకిస్తాన్, రష్యా, బ్రిటన్, అమెరికాలు తమ ప్రతినిధుల పేర్లను అప్పుడే ప్రకటించాయి. వీరుగాక మరో 150 మంది సాధారణ ప్రతినిధులు కూడా హాజరౌతారు.

ఈ సమావేశం జరిగేప్పుడు గ్రుడ్డితనానికి సంబంధించిన డాక్యుమెంటరీ చిత్రాలు ప్రదర్శింపబడతాయి.

త్వరలో హర్యానా ట్రాక్టర్ల కర్మాగారం ఉత్పత్తి ప్రారంభం

సిలాఖేరి, మే 12

హరియానాలోని సిలాఖేరిలో రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల సంస్థచే నిర్మించబడుతున్న ట్రాక్టర్ల కర్మాగారం వచ్చేజులైనాటికి ఉత్పత్తిని ప్రారంభిస్తుంది. ఇక్కడి విదేశాల నుండి దిగుమతి చేసుకొనే విడిభాగాలతో ట్రాక్టర్లను తయారుచేస్తారు.

ఈ కర్మాగారంలో తయారయ్యే ట్రాక్టర్లను హరియానా, పంజాబ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల ప్రదేశ్, జమ్ము కాశ్మీర్ రాష్ట్రాలకు సరఫరా చేస్తారు.

మొదట 500 టెలాన్ 20" ట్రాక్టర్లకు సరిపోయే విడి పరికరాలు జూలై నెలలోపల రావచ్చునని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ (రియల్ డి. కటారియా తెలియజేశారు.

సిలాఖేరి కర్మాగారంలో 1500 ట్రాక్టర్లను తయారుచేయుటకు సరిపోయే విడిపరికరాలను దిగుమతి చేసుకొనుటకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

ఇంతవరకు విదేశాలనుండి దిగుమతిచేసిన ట్రాక్టర్లను, స్వదేశీ ట్రాక్టర్లను ఈ సంస్థ పంపిణీ చేయుచున్నది. గత సంవత్సరం 200 విదేశీ ట్రాక్టర్లను పంపిణీచేసింది. ఈ సంవత్సరం 1200 విదేశీ ట్రాక్టర్లను పంపిణీ చేస్తుంది. వీటిలో కొన్ని అప్పుడే దిగుమతి అయ్యాయి. వారుగ పద్ధతిపై వ్యవసాయ పరికరాలనుయిచ్చుటకుఈసంస్థనిశ్చయించింది

రాష్ట్రపతి చే అట్లాస్ సైకిల్ ఫ్యాక్టరీ సందర్శన

పోనపేట, మే 12

భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పోనపేటలోని అట్లాస్ సైకిల్ ఫ్యాక్టరీని యిటీవల సందర్శించారు.

అట్లాస్ యజమానులు ఫ్యాక్టరీని బాగా అనుమతులు, పర్యాటపులను. రాష్ట్రపతికి చూపించారు. ఫ్యాక్టరీ పని తీరువల్ల రాష్ట్రపతి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

దేశవాసికి సహాయం అవసరమైనదే సైకిళ్ళను ఎక్కువ సంఖ్యలో ఉత్పత్తిచేయడం వల్ల జాతి నిజంగా సంతోషిస్తున్నట్లు శ్రీ వి. వి. గిరి తన సందర్శన ముగింపు సందర్భంలో అట్లాస్ పనివారికి, అహ్వానితులకు చెప్పారు.

విదేశీ సహకారం లేకుండా ప్రతి చిన్న అట్లాస్ భాగంకూడా యిక్కడే తయారు చేయడంవల్ల ఆయన తన ఆశ్చర్యాన్ని ప్రకటించారు.

విదేశీ సాయం లేకుండా తయారుచేసే భారతీయ సైకిళ్ళు మంచివి కావనే దుర్బుద్ధిని మార్చుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సైకిల్‌కు తనకు ఉన్న సంబంధం గురించి రాష్ట్రపతి చెబుతూ తాను 9 వ ఏటనే సైకిల్ ఉపయోగించడం నేర్చానని 30-35 సంవత్సరాల వరకు సైకిల్ వాడానని శ్రీ గిరి చెప్పారు.

పరిశ్రమ ఎదుర్కొంటున్న దుస్థితి దృష్టిలో పెట్టుకొని కార్మికులు పనిచేస్తున్నందుకు శ్రీ గిరి అభినందించారు. కార్మికులు తమ బాధ్యతలు గుర్తించి పరిశ్రమం విస్తరణకు కృషి చేయాలన్నారు.

కొత్త ఆశల్ని రేకెత్తించిన దశ సూత్ర పథకం

[విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి]

మాస్కో, మే 12

పారిస్ శాంతి చర్చల్లో వియత్నాం సమస్య పరిష్కారానికి దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన ప్రతిపాదించిన దశ సూత్ర పథకం కొత్త ఆశలను చిగురింప చేసింది.

శాంతి చర్చల్లో ఏర్పడ ప్రతిష్టంభన పరిష్కారానికి చేసిన ఈ సూచనలకు చాలా ప్రాముఖ్యతగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

అమెరికా తన సద్భావనను చూపుకొని, సమస్యా పరిష్కారానికి వీలుగా వ్యవహరించటాని కిది మార్గం చూపుతున్నదని సోవియట్ పత్రికలు వ్రాశాయి.

పారిస్ శాంతి చర్చల్లో పాల్గొంటున్న జాతీయ విముక్తి సంఘటన ప్రతినిధివర్గ నాయకులారా, సమావేశం అనంతరం పత్రికలవారితో మాట్లాడుతూ తాము సూచించిన పథకం, వియత్నాం సమస్యా పరిష్కారానికి చక్కని రాజకీయ మార్గమని స్పష్టం చేశారు.

విదేశీ జోక్యం లేకుండా దక్షిణవియత్నాం ప్రజలకు తమ భవిష్యత్తును తామునిర్ణయించుకునే హక్కు వుండాలనేది ఈ పథకం లక్ష్యమని ఆమె చెప్పారు. మొదట దక్షిణ వియత్నాంలో మిశ్రమప్రభుత్వం ఏర్పాటు చేయాలని, తర్వాత స్వేచ్ఛయుత ఎన్నికలద్వారా రాజ్యాంగ నిర్ణాయకసభకు ఎన్నికలు జరపాలని జాతీయ విముక్తిసంఘటన సూచించింది.

శాంతిని ఏర్పాటు చేసినాక ఎన్నికలు పూర్తయ్యే వరకు ఏ పార్టీకూడా దేశ ప్రజాభీకంపై తమపై తన్నాన్ని నెలకొల్పటానికి ప్రయత్నించరాదు.

వియత్నాంలో శాంతి, స్వాతంత్ర్యం, తటస్థతను కోరే రాజకీయ పక్షాలకు మాత్రమే మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు విషయంలో దర్శలకు అవకాశం యివ్వాలి.

"సైగాన్ ప్రభుత్వం యుద్ధం కావాలని కోరుతోంది. సైగాన్ ప్రభుత్వం అమెరికా తొత్తు" అని ఆమె విమర్శించింది.

5 లక్షల మంది అమెరికా సైనికులు వియత్నాంలో వుండగా స్వేచ్ఛగా ఎన్నికలు జరగటం అసాధ్యమని ఆమె చెప్పారు.

మే 16 వ తేదీ సమావేశ ప్రాముఖ్యత

మే 16 వ తేదీన జరిగే పారిస్ శాంతి సమావేశం చాలా ప్రాముఖ్యతగలదని తెలిపారు. శాంతి సాధన ప్రయత్నాల్లో ఇదొక మైలురాయి కావచ్చునని అన్నారు.

పారిస్ శాంతిచర్చల్లో ఏర్పడ్డ ప్రతిష్టంభనను తొలగించటానికి జాతీయ విముక్తి సంఘటన ప్రతిపాదనలు తోడ్పడుతాయని పత్రికలు వ్రాశాయి. సైగాన్ అంగీకరించితే ఆ సమస్యలు పరిష్కారమవుతాయని పత్రికలు వ్రాశాయి.

జాతీయ విముక్తి సంఘటన ప్రతిపాదన ప్రకారం దక్షిణ వియత్నాంలో ఏర్పడే మిశ్రమ ప్రభుత్వం, అమెరికాతోసహా పరాయిదేశాల సైన్యాలను ఉపసంహరించే పనిని మొదట పూర్తిచేయాలి. దురాక్రమణ

ఎస్.ఎస్.పి. ఛైర్మన్‌గా శ్రీ ఠాకూర్

ప్రధాన కార్యదర్శిగా జార్జి ఫెర్నాండెజ్

జబల్‌పూర్, మే 12

ఎస్.ఎస్.పి.ఛైర్మన్‌గా శ్రీ కర్పూరీఠాకూర్ సోషలిస్టు పార్టీ ప్రధానకార్యదర్శిగా శ్రీ జార్జి ఫెర్నాండెజ్ ఎన్నికయారు. శ్రీ ఫెర్నాండెజ్ పత్రికా విలేకర్ల సమావేశంలో నిన్న పార్టీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.

23 సభ్యులగల కార్యవర్గంలో శ్రీమతి శాంతినాయక్ (మహారాష్ట్ర). శ్రీయుతులు జి. వి. సరస్వతి అమ్మాళ్ (అస్సాం) బి. వి. పట్టి (ఆంధ్రప్రదేశ్). ఎ. ఎస్. బిడోరియా, పి. ఎస్. సింగ్, రామ్‌సేవక్ యాదవ్ సాలీగ్రామ్ జైస్వాల్ (ఉత్తరప్రదేశ్). రాధీ రాయ్ (ఒరిస్సా). వీరేంద్రకుమార్ (కేరళ). సుందరమ్, దురైబాబు (తమిళనాడు). తులసిబాబా (గుజరాత్). ఆరీఫ్ బేగ్, జగదీష్ జోషీ, బాలేశ్వర దయాళ్, (మధ్యప్రదేశ్) బి.టి. శర్మ (మణిపూర్) జె. హెచ్. పటేల్ (మైసూర్) పి. త్రిపాఠి (రాజస్థాన్) డి. ఎస్. మండల్, రామానంద్ తివారి, బోలా ప్రసాదసింగ్ (బీహార్) మణి రామబజ్గి (హర్యానా) వున్నారు.

రాబోయే కొలదికాలంలో ఎస్. ఎస్.పి. పార్టీ అధ్యక్షులు శ్రీ కర్పూరీ ఠాకూర్ రాజీనామా చేస్తారన్నవార్తను శ్రీజార్జిఫెర్నాండెజ్ విన్న ఖండించారు.

తనకు తెలిసినంతవరకూ శ్రీ ఠాకూర్ రాజీనామా చేయాలని భావించడం లేదని శ్రీ ఫెర్నాండెజ్ పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

తక్కువ స్థానాలలో ఏర్పాటుచేసిన పాత, కొత్త కార్యవర్గ సభ్యుల సమావేశానికి శ్రీ ఠాకూర్ రాలేదని శ్రీ ఫెర్నాండెజ్ పేర్కొన్నారు.

ప్రేమ్ భాసిన్ వ్యాఖ్య

ఎస్. ఎస్. పి. రాజకీయ తీర్మానంపై ప్రజా సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమభాసిన్ వ్యాఖ్యానిస్తూ చైర్మన్‌గా పదవీ విరమణ చేయనున్న శ్రీ ఎస్. ఎం. జోషీ సవరణ సభలో ఓడిపోవడంలో ఎస్.ఎస్. పి. పి. ఎస్. పి. విలీనానికి వున్న అవకాశం కాస్తా పోయిందని పేర్కొన్నారు.

రాజకీయ శక్తుల విభజనకు ఎస్.ఎస్.పి. తీర్మానం మరింత దోహదం చేసిందని శ్రీ భాసిన్ అన్నారు.

శ్రీ యుతులు రాజ్‌నారాయణ, మధు లిమాయే, జార్జిఫెర్నాండేజ్ లాంటివాళ్ళు ఎస్. ఎస్. పి.లో వున్నంతకాలం, సోషలిస్టు, ప్రజాతంత్ర పార్టీల సమైక్యత సాధ్యం కాదన్నారు.

రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీలో చీలికలు?

కలకత్తా, మే 11

బెంగాల్ ఐక్యసంఘటనలో భాగస్వామియైన రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీలో కలతవల్ల త్వరలో ఆ పార్టీలో చీలికలకు దారితీసే సూచనలున్నాయి.

ఈ విషయాన్ని రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ సుధీన్ కుమార్ మరో యిద్దరు, తిరుగుబాటు రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ శాసన సభ్యులు సూచనప్రాయంగా తెలిపారు.

ఈ శాసన సభ్యులు పార్టీ నిర్ణయాలను ధిక్కరించి, పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించారని శ్రీ సుధీన్‌కుమార్ చెప్పారు.

శ్రీ సుధీన్‌కుమార్ ఎన్నిక కావడానికి వీలుగా తమలో ఎవరొకరు రాజీనామా చేయాలని తమపై నాయకత్వం వత్తిడితెచ్చినట్లు శ్రీదాస్ శ్రీ అతి ఆరోపించారు.

శ్రీ జయార్ మంత్రిగా కొనసాగాలంటే అందుకు శాసన సభకు ఎన్నిక కావాలి. ప్రస్తుతం శ్రీ జయార్ ఏ సభలోను సభ్యుడు కాదు.

బెంగాల్ శాసనసభ, శాసనమండలిని రద్దుచేయాలని రోడు యా తీర్మానించిన పంచాతి పార్టీకి లెరిగినదే.

ఇద్దరు తిరుగుబాటుశాసనసభ్యులు విద్యాంగౌడుకు రేషన్ ధరలు పెంచినందుకు

కేరళ ఐక్య సంఘటన సుదీర్ఘ చర్చలు

అవినీతి ఆరోపణలపై

తిరువనంతపురం మే 11

కేరళ 8 పార్టీల ఐక్యసంఘటన సమన్వయకమిటి నేటిసాయంత్రం ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అధ్యక్షతన సమావేశం అయింది. అర్థికమంత్రిపై వచ్చిన అవినీతి ఆరోపణలపై న్యాయవిచారణ జరిపించాలని నిర్ణయిస్తూ ముఖ్యమంత్రి, అర్థికమంత్రి శ్రీ కుంజాకి పంపిన లేఖ. ఐక్యసంఘటన భాగస్వాముల పరస్పర ఆరోపణలు ప్రచారంగా చర్చకు వచ్చాయి. ఐదున్నరగంటలపాటు సుదీర్ఘ చర్చలు జరిగినా ఐక్యసంఘటన పార్టీలు ఏకీభావానికి రాలేకపోయాయి.

కుంజాకు ముఖ్యమంత్రి పంపిన లేఖ వివరయితే తమ పార్టీ వైఖరిని తెలుపుతూ, ఇండియన్ సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ శ్రీధరన్ ముఖ్యమంత్రికి, భాగస్వామ్యపార్టీలకు లేఖలు అందజేశారు.

శ్రీ ధరన్ పత్రికల వారితో మాట్లాడుతూ ఆ లేఖలోని సారాంశాన్ని వెల్లడించడానికి తిరస్కరించారు.

శ్రీ కుంజాకి ముఖ్యమంత్రి పంపిన లేఖ దురుద్దేశంతో కూడుకున్నది. దాదాపు రహితమైనది గర్వంతోకూడినదని ఆయన పేర్కొన్నారు.

ఐక్యసంఘటనను విచ్ఛిన్నం చేయడానికి మార్క్సిస్టుపార్టీ పథకం ప్రకారం చేస్తున్న దర్యలను ఆ లేఖ ప్రతిబింబిస్తున్న దన్నారు. ఇది తమను రాజకీయంగా దెబ్బతీయాలన్న యత్నమేగాని, అవినీతి నిరోధానికి సంబంధం లేదని అన్నారు.

రాత్రి 8-30 గంటలకు సమావేశం వాయిదాపడింది.

మంత్రులందరిపైనా, అన్ని స్థాయిలోను వచ్చే అవినీతి ఆరోపణలపై న్యాయ విచారణ జరపడానికి తమ పార్టీ సిద్ధమని ఇండియన్ సోషలిస్టుపార్టీ ప్రతినిధి చెప్పారు. తమ వైఖరికి కమ్యూనిస్టుపార్టీ, ఆర్. ఎస్. పి. ముస్లింలీగ్‌లనుండి పూర్తి తోడ్పాటు లభించిందని ఆయన చెప్పారు.

గతంలో మార్క్సిస్టుపార్టీ మంత్రి శ్రీ ఇంబిచిబావాపై వచ్చిన అవినీతి ఆరోపణకు ప్రాథమిక సాక్ష్యాధారం లేదని. అందువలన న్యాయవిచారణ జరపవలసిన అవసరం నేదని తాను అభిప్రాయపడుతున్నానని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ చెప్పిన విషయం పాఠకులకు విదితమే.

గవర్నర్‌తో నాయకుల భేటి

కమ్యూనిస్టు పార్టీ, ముస్లింలీగ్, ఇండియన్ సోషలిస్టు పార్టీ నాయకులు నేడు కేరళ గవర్నర్ శ్రీ విశ్వనాథన్‌ను కలుసుకున్నారు.

గవర్నర్‌ను కలుసుకున్నవారిలో ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. అర్. కురూప్ (ఐ.యన్.సి) విద్యామంత్రి శ్రీ సి. హెచ్. మహమ్మద్ కోయా (ముస్లింలీగు) ఆర్థిక మంత్రి శ్రీ కుంజా (ఐ. యస్. పి.) వ్యవసాయ మంత్రి శ్రీ ఎం. ఎస్. గోవిందన్‌నాయర్ (కమ్యూ) సయిద్ అబ్దుల్ రెహమాన్ బఫికితంగల్ (రాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షులు) వున్నారు.

నంబూద్రిపాద్‌కు సుందరయ్య సమర్థన

తిరువనంతపురం, మే 21

కేరళ అర్థికమంత్రి శ్రీ పి. కె. కుంజాపై ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ గైకొన్న దర్యను మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుందరయ్య నిన్న ఇక్కడ గట్టిగా సమర్థించారు.

కుంజా విషయంలో ఐక్య సంఘటన సమన్వయ కమిటీ యిచ్చిన ఆదేశాల కనుగుణంగానే ముఖ్యమంత్రివ్యవహరించారనినిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో శ్రీ సుందరయ్య చెప్పారు.

ఐక్య సంఘటనలో ఏ విధమైన సంక్షోభాన్ని సృష్టించాలని తమ పార్టీ కోరడం లేదని. ఐక్య సంఘటన విధి నిర్వహణను దెబ్బతీసే విధంగా ఏ మంత్రిపైన, లేదా, పార్టీ పైన చర్య తీసుకోవాలని వాంఛించుట లేదని అటువంటి అవాంఛనీయ పరిణామాన్ని నిరోధించడానికి సాధ్యమైన దంతా తమ పార్టీ చేస్తుందన్నారు.

కానీ ప్రజాతంత్ర ఉద్యమ ప్రయోజనానికి, ఐక్యసంఘటన మంత్రివర్గ ప్రతిష్టకే భంగం వాటిల్లే పరిస్థితి ఉత్పన్నమైనప్పుడు కొన్ని సమస్యలపై చర్య తీసుకోక తప్పదని ఆయన అన్నారు.

అయితే ఏ పార్టీ అయినా ముఖ్యమంత్రి నిజాయితీని శంకించినా, ఆయన్ను, తమ పార్టీని నిందించడానికి ప్రయత్నించినా ఆ మంత్రివర్గంలో లేదా ఆ సమన్వయకమిటీలో తాము కొనసాగబమన్నది. స్పష్టమన్నారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రతిపాదించిన 13 అంశాల కార్యక్రమాన్ని అయనతోసిపుచ్చారు. ఏదేనా లేమైనాపుంటే వాటికి పార్టీలు సమన్వయ కమిటీలోను, మంత్రుల స్థాయిలోను చర్చల ద్వారా పరిష్కరించవచ్చునన్నారు.

శ్రీ సుధీన్‌కుమార్‌ని విమర్శించారు.

తమపార్టీ శాసనసభ్యుల ఏమర్పలను శ్రీ కుమార్ త్రోసిపుచ్చారు. అయితే తమ పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశంలోపాల్గొని ప్రమోషిడా చర్యలు తీసుకోవలసిందని శ్రీ కుమార్ హెచ్చరించారు.

ఈ విషయంపై సీనియర్ ఐక్యసంఘటన నాయకులతో శ్రీ సుధీన్ చర్చించారు. రేపు జరిగే ఐక్య సంఘటన సమావేశంలోకూడా ఈ విషయం తర్వాత రావచ్చు.

తమిళనాడులో కరువుపల్ల మామిడి పళ్ల పంటకు దెబ్బ

మద్రాసు మే 12

తమిళనాడులోని అనేక జిల్లాలలో ఏర్పడిన కరువు పరిస్థితులవల్ల 60 శాతంమామిడి పళ్ళ పంట దెబ్బతిన్నది. అందువల్ల మామిడి పళ్ళ ధరలు అధికంగా పెరిగిపోయినట్లు వ్యవసాయశాఖ సంబంధించిన అధికారి పి. టి. ఐ. విలేకరికి తెలియజేశారు.

తమిళనాడులో ప్రతిసంవత్సరం 2 లక్షల 50 వేల టన్నుల మామిడి పళ్ల పంట తున్నాయి. రాష్ట్రంలో 08 వేల ఎకరాలలో మామిడిపళ్ళను పండించుచున్నారు.

మామిడిపళ్ళలభికంగాపండేఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, మైసూరురాష్ట్రాలలో పంట సంతృప్తి కరంగావుంది. భారతదేశం ప్రతి సంవత్సరం చేయు టన్నుల మామిడిపళ్ళను బ్రిటన్ తదితర బహిపాదేశాలకు ఎగుమతి చేస్తుంది. తమిళనాడులో పండే మామిడి పళ్ళపై విదేశస్తులు ఎక్కువ మోజుపడుతున్నారు.

బోటు ప్రమాదంలో ముగ్గురి మృతి

పాట్నా, మే 11

బీహార్‌లోని చంపరానా జిల్లా మోతిహార్ సబ్‌డివిజన్‌లో ఒకనదిలో బోటుమునిగినందువల్ల అనేకమంది, మునిగిపోయినట్లు భావిస్తున్నారు. యీ విషయం నేడిక్కడకందిన వార్తలబట్టి తెలుస్తుంది. బోటులో ఎక్కువ మంది ప్రయాణీకులు ఎక్కినందువల్ల బోటుమునిగి పోయిందని గోపిందగంజ్ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారని రాజధాని కందిన వార్తలబట్టి తెలుస్తున్నది.

3 మృతదేహాలు, ఒక గుర్రం కళేబరాన్ని నదినుండి వెలికి తీశారు.

పశుసంగణాభివృద్ధి కార్యక్రమాల పట్ల శ్రద్ధ అవసరం

ప్రణాళికాసంఘ సభ్యుడు శ్రీ వెంకటప్పయ్య విజ్ఞప్తి

బొంబాయి, మే 12

వ్యవసాయం తరువాత పశుసంగణాభివృద్ధి కూడా ఎందుకు అభివృద్ధి చెందలేదో పరిశీలించేందుకు పశుసంగణశాస్త్రజ్ఞులు, నిపుణులు సకల వర్గాలు తీసుకోవాలని ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ బి. వెంకటప్పయ్య నేడు కోరాడు.

మొక్కజొన్న, గోధుమ దరిసంటలపెంచడం, పశుసంగణాభివృద్ధికంటే చాలా ముందుకు వెళ్ళినట్లు ఆయన చెప్పారు.

పశు సంక్షేమ కార్యక్రమాల సదస్సును ప్రారంభిస్తూ శ్రీ వెంకప్పయ్య పైవిధంగా చెప్పారు.

మహారాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ సి. కె. సావంత్ అధ్యక్షత వహించారు.

120 మంది శాస్త్రజ్ఞులు, నిపుణులు, అధికారులు ఈ సభలో పాల్గొంటున్నారు. పశుసంగణాభివృద్ధికి సంబంధించిన 20 పత్రాలను చర్చిస్తారు.

వ్యవసాయంవలె పశుసంగణాభివృద్ధి కేవలం విషయంగాదని జంతువులకు, వృక్షాలకు భేదముందని ఆయన అన్నారు. వ్యవసాయ పెంపుదల మానవునికి సుఖసౌర్యము, చేతనైన విషయమనిఆయన చెప్పారు.

వ్యవసాయోత్పత్తులకు పశుసంగణాభివృద్ధి ఎంత అవసరమైనదో గత 5 సంవత్సరాలు అనుభవం బుజువుచేస్తున్నాయనిశ్రీ సావంత్ తన అధ్యక్షోపన్యాసంలో చెప్పారు.

పశుసంగణాభివృద్ధి పథకానికి యిటీవలి కాలంలో మాంద్యం ఏర్పడి నందువల్ల, పశువుల పెంపకం ఉత్పత్తులపై క్రియాత్మక వైఖరి అవలంబించవలసిన అవసరం ఏర్పడినట్లు శ్రీ సావంత్ చెప్పారు.

కూచ్ బీహార్ రాజానుంచి

75 వేల భీగాల భూమి స్వాధీనం

బెంగాల్ ప్రభుత్వంచే నోటీసులు జారీ

కలకత్తా, మే 12

తన స్వాధీనంలో అదనంగా వున్న 75 వేల బీగాలు భూమిని ప్రభుత్వానికి స్వాధీనం చేయవలసిందిగా కూచ్ బీహార్ మహారాజాకు పశ్చిమ బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వం నోటీసులు జారీచేసింది.

ఎస్టేట్ ఎక్విజిషన్ చట్టంక్రింద 75 బీగాల వ్యవసాయభూమి, 60 బీగాల వ్యవసాయేతర భూమికి మాత్రమే కూచ్ బీహార్ రాజా అర్హులని పేర్కొంటూ ఈనెల 6 వ తేదీన భూమిస్వాధీనాలు విడుదల చేసిన ప్రకటనకు అనుగుణంగా ప్రభుత్వం పై నోటీసు జారీ చేసింది.

1956 లో ఎక్విజిషన్ చట్టం చేయబడిన రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులు ఈ చట్టంవల్ల భంగపడుతాయన్న ఉద్దేశంతో కూచ్‌బీహార్ రాజాభ ఈ చట్టంఅన్వయించబడలేదు.

TALK OF THE TOWN Shatranj

లక్ష రూపాయలు సంపాదించండి !

నెలవారీ 10 రూపాయలు వాయిదా పద్ధతిని అల్‌వర్లర్ జపాన్ మోడల్, ఇలెక్ట్రిక్ టైప్ ట్రాన్సిస్టర్ మీకుకోరి ఎక్కడైనా బొమ్మంతో ఉన్న సంగీతంతో ఆనందించుటకు, ఉచిత ప్రచార్థ్య లాటరీ టిక్కెట్లను నేరే వ్రాయండి :

COOPEX INDIA (27)
P. Box 1616 - DLLHI-6

నెలవారీ 15 రూపాయల తేలిక వాయిదా పద్ధతిని స్టాండర్డ్ జపాన్ మోడల్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ అల్‌వర్లర్ 3 బాండ్ 8 ట్రాన్సిస్టర్స్ డబుల్ స్పీకర్ ఖరీదు రు300/- అమ్మకపుధరతో అందమైన 69 పర్సెంట్ రైతితో అన్ని గ్రామాలకు పట్టణాలకు సంపబడును. వ్రాయండి.

TOKYO AGENCIES (VAV)
Post Bag No. 11, NEW DELHI-1

నెలవారీ రు. 10/- వాయిదా పద్ధతిని ట్రాన్సిస్టర్ పొందండి !



ప్రపంచ ప్రసిద్ధిచెందిన ఎక్కువ శక్తిగల ధర రు. 165/- నవీన జపాన్ మోడల్ అశ్చర్యకరమైనది. హామీ గలది "World Voice" 8 బాండ్, అల్‌వర్లర్ ట్రాన్సిస్టర్ డైల్ లైట్‌తో అతి గ్రామానికి, పట్టణాలకు సంపుతాము.

ALL WORLD AGENCY (T)
Kalyanpura, Delhi - 6.

జామా రబ్
శక్తివంతమైనది + ధర తక్కువైనది
బాధ నివారిణి
60 సంవత్సరములుగా ఉపయోగించబడినది
జామా-ఆయిల్-రబ్-ఇన్ పేలర్ తలనొప్పి, జలుబు, బ్రాంకైటిస్‌రాకుండ
అమిసో లిమిటెడ్ పో. బా. 518, ఢిల్లీ-6
పో. బా. 1648, బొంబాయి-18

ఒక ఇక్రమంలో కళకోసమే పళ్ళు, మరియొక క్రమంలో అందం పెంచు తున్నాయి. ఏవి అసలు? ఏవి నకలు? "ఆకర్షణ పోటీ ఫోటోగ్రాఫర్, కె. రెడ్డప్ప

మీరు ఏది అసలైనదో చెప్పగలరా ?

ఒక మంచి ఉత్పత్తికి త్వరలోనే నకలు ఉత్పత్తి చేయబడుతుంది. ఒక్కొక్కప్పుడు నకలు వస్తువు అసలు ఉత్పత్తిలాగ కనబడుతుంది.

కిర్లోస్కర్ 5 హార్స్ పవర్/ఎవి 1 డీసెల్ ఎంజిన్‌కు రంగు, ఆకారము, సైజు మరియు పై డిజైన్‌కు ఎప్పుడు నకలు తయారుచేయబడుతోంది. అయితే, కిర్లోస్కర్ ఎవి 1కు సాటిలేక, విశ్వసనీయత, మరియు సమర్థతతో పనిచేయుట, మెరుగగు ప్రమాణములు కలవు అందువలన నకలీదాన్ని, దానికి సరిసమానంగా ఎప్పుడూ చేయలేరు.

కిర్లోస్కర్ ఎవి 1, వ్యవసాయము మరియు పరిశ్రమ మొదలగు వివిధ ఉపయోగములకు అనువుగా వుండే "మల్టీ-పర్పస్" డీసెల్ ఎంజిన్.

తృతత్వము, ఆధారపడియర, పొదుపుతనము, కాలాకాలం మన్నిక మరియు పరిశుభ్రతమే తృప్తికరంగా పని చేయుటలో దానికి ఆదే సాటిమైనది. ఇంతేగాక, అది పత్వరం ఇచ్చే, అర్హితమైన ప్రమాణములు గల, కిర్లోస్కర్‌వారి, అమ్మకం తరువాత సర్వీసు సదుపాయం గలది.



Kirloskar
ఎవి 1-5 హార్స్ పవర్
డీసెల్ ఎంజిన్

అసలైన కిర్లోస్కర్ ఎవి 1-5 హార్స్ పవర్ ఎంజిన్‌ను కొనండి. ఎప్పుడు దాని సరిపోలు దానంత బాగుండదు!

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి., ఎల్విన్‌స్టన్ రోడ్, కర్కీ, పూనా-3 (ఇండియా)

కిర్లోస్కర్ (ఇ.) కిర్లోస్కర్ ఆయిల్ ఇంజిన్స్ లిమిటెడ్‌కు లైసెన్స్ తల్గిన కిర్లోస్కర్ ప్రొప్రయిటరీ లిమిటెడ్‌వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.



ఆగండి!

సొమ్మును అతి సురక్షితంగా వెంటగొనిపోయే విధానం — స్టేట్ బ్యాంకు ప్రయాణీకుల చెక్కులు

ఇంకా మీరు వాటిని వేగంగా లెక్కించుకుని మార్చుకోవడం, బ్యాంకింగ్ వేళ కాని సమయంలో సహాయం, అవి మరకపడినా, మరెక్కడా వాటిని లెక్కించుకుని మార్చుకోవడం, అవి పోయినా, దొంగిలించినా — మీ సొమ్ము మీకు తిరిగి లభించుతుంది అవి కనీసపు లేకుండా ఇవ్వబడతాయి. అవి రూ. 50/- మరియు రూ. 100/- విలువల్లో లభిస్తాయి. ఇంకోమాట మీరు ప్రయాణం చేయునప్పుడు — స్టేట్ బ్యాంకు ప్రయాణీకుల చెక్కులను వేసికొని ప్రయాణం చేయండి.

స్టేట్ బ్యాంక్ ప్రయాణీకుల చెక్కులు
—సొమ్మును అతి సురక్షితంగా వెంటగొనిపోయే విధానం.

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: చేమూలపల్లి శ్రీకృష్ణ. ముద్రణ : స్వతంత్ర ఆఫ్సెట్ ప్రింటర్స్, విజయవాడ-4.